# విశాల భారతి

తెలుగు దినపత్రిక

25-12-2025

www.vishalabharati.com
epaper.vishalabharati.com

గురువారం, హైదరాబాద్ | సంపుటి:3 సంచిక: 355


## నింగిలోకి ‘బాహుబలి’

- ఇస్రో మరో అద్భుత ఘనతను తన ఖాతాలో వేసుకుంది
- బ్లూబర్డ్ బ్లాక్-2 ఉపగ్రహాన్ని విజయవంతంగా కక్ష్యలో ప్రవేశపెట్టింది
- సతీష్ ధవన్ స్పేస్ స్టేషన్ నుంచి ఈ ప్రయోగం చేపట్టారు
- శాటిలైట్‌ను స్వదేశీ టెక్నాలజీతో రూపొందించారు
- అంతరిక్షం నుంచి 4జీ, 5జీ బ్రాడ్‌బ్యాండ్ సేవలను అందిస్తుంది

03







# కేసీఆర్ చరిత్ర ఖతం

## కొడంగల్ వేదికగా రాజకీయాల్లో మరోసారి వేడి రాజుకుంది

- కేసీఆర్‌పై సీఎం రేవంత్ రెడ్డి ఘాటు వ్యాఖ్యలు చేశారు
- 2029లో కాంగ్రెస్ మళ్లీ అధికారంలోకి వస్తుందన్నారు
- కేసీఆర్ రాజకీయంగా కోలుకోవడం అసాధ్యమని శపథం చేశారు
- కాంగ్రెస్‌ను 87 సీట్లతో అధికారంలోకి తీసుకొస్తానని ధీమా వ్యక్తం
- బీఆర్ఎస్, కేసీఆర్ చరిత్ర ముగిసిపోయిందని అన్నారు
- ధైర్యం ఉంటే కేసీఆర్ అసెంబ్లీకి రావాలని సవాల్ విసిరారు

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**

కొడంగల్ వేదికగా తెలంగాణ రాజకీయాల్లో మరోసారి వేడి రాజుకుంది. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, బీఆర్ఎస్ పార్టీ లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అత్యంత ఘాటు వ్యాఖ్యలు చేశారు. 2029 ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని మళ్లీ అధికారంలోకి తీసుకురావడమే తన లక్ష్యమని, కేసీఆర్ ఇక రాజకీయంగా కోలుకోవడం అసాధ్యమని ఆయన సవాల్ విసురుతూ శపథం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భవిష్యత్తు ఎన్నికలపై స్పష్టమైన అంచనాతో సవాల్ విసిరారు. ఒకవేళ 2029లో ప్రస్తుతమున్న 119 నియోజకవర్గాలకే ఎన్నికలు జరిగితే, కాంగ్రెస్‌ను 87 సీట్లతో అధికారంలోకి తీసుకొస్తానని ధీమా వ్యక్తం చేశారు. ఒకవేళ నియోజకవర్గాల పునర్విభజన జరిగి 150 స్థానాలకు ఎన్నికలు జరిగితే.. 100కు పైగా స్థానాల్లో విజయం సాధించి తీరుతామని స్పష్టం చేశారు. ‘నేను రాజకీయాల్లో ఉన్నంత కాలం కేసీఆర్ అధికారంలోకి రావడం ఇక కలనే’ అని ఆయన వ్యాఖ్యానించారు. బీఆర్ఎస్, కేసీఆర్ చరిత్ర ముగిసిపోయిందని కొడంగల్ సాక్షిగా రేవంత్ రెడ్డి శపథం చేశారు. కేవలం బయట విమర్శలు చేయడం కాదు.. ధైర్యం ఉంటే అసెంబ్లీకి వచ్చి చర్చించాలని కేసీఆర్‌కు రేవంత్ రెడ్డి సవాల్ విసిరారు. ‘పది మందిని వెనకేసుకుని పొంకనాలు కొట్టుడు కాదు.. అసెంబ్లీకి రండి, ఏ అంశంపై అయినా అర్థవంతమైన చర్చ చేద్దాం’ అని పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రయోజనాలకు సంబంధించిన కాళేశ్వరం ప్రాజెక్టు, కృష్ణాగోదావరి జలాల పంపిణీ, ఫోన్ ట్యాపింగ్ వంటి కీలక అంశాలపై చర్చకు తాము సిద్ధమని ప్రకటించారు.

మిగతా 3లో..

## మిత్రీతో సహా తీర్చేద్దాం

- నర్సాపూర్‌లో బీఆర్ఎస్ సర్పంచులను హరీష్ రావు సన్మానించారు
- ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డిపై సంచలన ఆరోపణలు చేశారు
- సారా పంచి కాంగ్రెస్ పార్టీ సర్పంచులను గెలిపించుకున్నారు
- బిడ్డా రేవంత్ రెడ్డి బీఆర్ఎస్ ఒక ఉద్యమ పార్టీ అని అన్నారు
- ఎంపీటీసీ, జెడ్పీటీసి ఎన్నికలు పెట్టాలని డిమాండ్ చేశారు
- రెండు సంవత్సరాల తర్వాత గులాబీ జెండా ఎగురుతుందన్నారు

03





## మేడారం జాతరలో కీలక ఘట్టం ఆవిష్కృతం

- మేడారంలో నూతన గద్దెలపై పగిడిద్దరాజు, గోవిందరాజులు
- గద్దెల ప్రాంగణంలో పటిష్టంగా భద్రత ఏర్పాట్లు చేపట్టారు
- ఈ పనులకే రూ.101 కోట్ల నిధులను ఖర్చు చేస్తోంది
- ఆదివాసీ సంప్రదాయాలకు అనుగుణంగా ఈ కార్యక్రమాన్ని చేశారు
- మేడారం జాతరను ప్రభుత్వం వైభవంగా నిర్వహించనుంది
- జాతర జనవరి 28 నుంచి 31 వరకు జరిగనుంది

02

## బరాబర్ కాంగ్రెస్ ఎమ్మెల్యేనే.!

- రాష్ట్ర రాజకీయాల్లో పార్టీ ఫిరాయింపుల అంశం హాట్ టాపిక్‌గా మారింది
- ఐదుగురు ఎమ్మెల్యేలపై స్పీకర్ కీలక ప్రకటన చేసిన విషయం తెలిసిందే
- ఈ నేపథ్యంలో ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ కీలక ప్రకటన చేశారు
- ఫిరాయింపుల వ్యవహారం తెలియదని, తాను కాంగ్రెస్ పార్టీలోనే ఉన్నానని స్పష్టం
- రాబోయే జీహెచ్ఎంసీ ఎన్నికల్లో విజయం సాధిస్తాయని ధీమా వ్యక్తం చేశారు
- కాంగ్రెస్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్తానని చెప్పకొచ్చారు

02

## అవినీతి అమాయకుడు

- తెలంగాణ రవాణా శాఖలో అవినీతి మరోసారి బట్టబయలైంది
- మహబూబ్‌నగర్ డీటీసీ కిషన్ నాయక్ కేసు సంచలనంగా మారింది
- ఆదాయానికి మించి ఆస్తులు కూడబెట్టిన కేసులో అరెస్ట్ చేశారు
- ఆస్తుల చిట్టా చూసి ఏసీబీ అధికారులే షాక్ తిన్నారు

02



## కాంగ్రెస్‌ను బొందపెట్టడం ఖాయం

- సీఎం రేవంత్ రెడ్డిపై కేటీఆర్ తీవ్ర స్థాయిలో మండిపడ్డారు
- పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టు గొంతుకోశారని విమర్శించారు
- చిల్లర డైలాగులతో చిందులు తొక్కడం రేవంత్ నైజమని విమర్శ
- కాంగ్రెస్ చేస్తున్న జలద్రోహాన్ని ఎండగడతామని కేటీఆర్ స్పష్టం
- స్వరాష్ట్రానికి నష్టం జరుగుతుంటే చూస్తూ ఊరుకోబోమన్నారు
- రైతన్నల హక్కులకు భంగం కలిగితే భగ్గున మండుతామని హెచ్చరించారు

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**

కొడంగల్ సభలో సీఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ధ్వజమెత్తారు. నీటి ద్రోహంపై జవాబు చెప్పలేక నికృష్టపు మాటలా అంటూ ఎక్స్ వేదికగా ప్రశ్నించారు. ‘జల హక్కులను కాపాడటం చేతగాని దద్దమ్మా... పెద్ద నోరేసుకోని అహంకారంతో అరుస్తున్నవా పాలమూరు ప్రాజెక్టు గొంతుకోసి... సొంత జిల్లానే దగా చేస్తున్నది చాలక దగుల్బాజీ కూతలు కూస్తున్నవా?. తెలంగాణ సోయిలేని..రాష్ట్ర ప్రయోజనాలను రక్షించలేని కోవర్ట్ బతుకు నీది!

మిగతా 3లో..





## నేను తెలంగాణ ప్రజల బాణాన్ని

- తాను తెలంగాణ ప్రజలు వదిలిన బాణాన్నని కవిత ప్రకటించారు
- యాదాద్రి భువనగిరిలో జాగృతి జనం బాటలో పర్యటించారు
- బీఆర్ఎస్‌తో తనకున్న ప్రస్తుత సంబంధాలపై కీలక వ్యాఖ్యలు చేశారు
- బీఆర్ఎస్ చేసిన పొరపాట్లలో తాను భాగస్వామినేనని అంగీకరించారు

02

## పెండింగ్ ప్రాజెక్టులపై ఫైటింగా..?

- పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకంపై బీఆరెస్, కాంగ్రెస్ విమర్శలు
- కాంగ్రెస్ నాయకులు పోటాపోటీగా విమర్శలు చేసుకుంటున్నారు
- నిజానికి కృష్ణా జలాల్లో తెలంగాణ వాటా 299 టీఎంసీలు
- దీనిని ఉపయోగించడంలో పాలకులు పూర్తిగా విఫలమయ్యారు
- వైఫల్యాన్ని కప్పిపుచ్చుకునేందుకు ఒకరిపై మరొకరు విమర్శలు
- కృష్ణా జలాల వాడకంలో కాంగ్రెస్, బీఆర్ఎస్ మధ్య షాడో ఫైట్
- నీటి వాడకం విషయంలో ఏపీ పాలకులు ముందు వరుసలో ఉన్నారు

03



# నేను తెలంగాణ ప్రజల బాణాన్ని

- తాను తెలంగాణ ప్రజలు వదిలిన బాణాన్నని కవిత ప్రకటించారు
- యాదాద్రి భువనగిరిలో జాగృతి జనం బాటలో పర్యటించారు
- బీఆర్ఎస్‌తో తనకున్న ప్రస్తుత సంబంధాలపై కీలక వ్యాఖ్యలు చేశారు
- బీఆర్ఎస్ చేసిన పొరపాట్లలో తాను భాగస్వామినేనని అంగీకరించారు
- బీఆర్ఎస్ నుంచి తనను ఎందుకు సస్పెండ్ చేశారో ఇప్పటి తెలియదు
- రీజనల్ రింగ్ రోడ్డు ప్రాజెక్టులో భారీ అవినీతి జరుగుతోందని ఆరోపించారు



**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**

తాను తెలంగాణ ప్రజలు వదిలిన బాణాన్నని కల్వకుంట్ల కవిత ప్రకటించారు. తనను ఎవరూ ఆదేశించలేరన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లాలో జాగృతి జనం బాట పర్యటనలో భాగంగా మీడియాతో మాట్లాడారు. తన రాజకీయ భవిష్యత్తు , బీఆర్ఎస్ పార్టీతో తనకున్న ప్రస్తుత సంబంధాలపై కీలక వ్యాఖ్యలు చేశారు. 19 ఏళ్లుగా జాగృతి ద్వారా ప్రజల్లోనే ఉన్నానని, 2029 ఎన్నికల్లో ఖచ్చితంగా బరిలో ఉంటానని ఆమె ప్రకటించారు. బీఆర్ఎస్ నుంచి తనను ఎందుకు సస్పెండ్ చేశారో ఇప్పటికీ కారణం తెలియదని, ఉరి వేసే వ్యక్తికి కూడా కారణం చెబుతారని, కానీ తనకు ఆ కనీస సమాచారం కూడా ఇవ్వలేదని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు జరిగిన కొన్ని పొరపాట్లలో తాను కూడా భాగస్వామినేనని కవిత బహిరంగంగా అంగీకరించారు. ముఖ్యంగా నిజామాబాద్ ఎంపీగా ఉన్న సమయంలో ఆలేరు ప్రాంత రైతులపై బేడీలు వేసిన ఘటనపై ఆవేదన వ్యక్తం చేశారు. అప్పుడు నేను పార్టీలో ఉన్నాను కాబట్టి ఆ పాపంలో నాకు కూడా భాగం ఉంది, అందుకే ప్రజలకు క్షమాపణలు చెబుతున్నాను అని పేర్కొన్నారు. తనను కేవలం నిజామాబాద్‌కే పరిమితం చేయడం వల్ల రాష్ట్రంలోని ఇతర సమస్యలను పట్టించుకోలేకపోయానని, తన ప్రవర్తన ద్వారా మళ్లీ ప్రజల నమ్మకాన్ని గెలుచుకుంటానని ఆమె ధీమా వ్యక్తం చేశారు.

రీజనల్ రింగ్ రోడ్డు ప్రాజెక్టులో భారీ అవినీతి జరుగుతోందని కవిత ఆరోపించారు. పెద్దల భూములను కాపాడటం కోసం పేదల భూములను బలి పెడుతూ అలైన్‌మెంట్లు మార్చుతున్నారని విమర్శించారు. దీనిపై జనవరి 5న హైదరాబాద్‌లో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహిస్తామని, ఆన్‌లైన్ మూమెంట్‌ను కూడా చేపడతామని వెల్లడించారు. బస్వాపూర్ రిజర్వాయర్ నిర్మాణం పూర్తయినా చుక్క నీరు రాలేదని, నిర్వాసితులకు సరైన పరిహారం అందలేదని ఆమె ప్రభుత్వంపై మండిపడ్డారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆర్ఎస్ఎస్ సీఎం అని, ఆయన అంతర్గతంగా బీజేపీతో కుమ్మక్కయ్యారని విమర్శించారు.

అలైన్‌మెంట్ లో గుంటభూమి కూడా పోనీయనని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అన్నారని కవిత తెలిపారు. ఎవరూ అధైర్యపడవద్దని, అందరం కలిసి అలైన్‌మెంట్ మార్పుకోసం కొట్లాడుదామని చెప్పారు. జనవరి 4న హైదరాబాద్‌లో ట్రిపుల్ ఆర్ నార్త్, సౌత్ భాగాల కోసం భూములు కోల్పోయే నిర్వాసితులతో మీటింగ్ ఏర్పాటు చేస్తానని తెలిపారు.

బీఆర్ఎస్ కోసం తాను 20 ఏండ్లు పని చేశానని కవిత అన్నారు. "నాపై ఎవరికి కోపం వచ్చిందో.. ఎవరు ఎక్కించి చెప్పారో తెలియదు.. కేసీఆర్ నన్ను పార్టీలోంచి తీసేశారు" అని పేర్కొన్నారు. పార్టీ నుంచి తీసేసినా ప్రజల మీద భరోసాతో కొట్లాడుదామని వచ్చానని చెప్పారు. సామాజిక తెలంగాణ రావాలని కోరుకున్నానని, కానీ తెలంగాణ వచ్చిన తర్వాత కొందరికే మేలు జరిగిందని, ప్రజల జీవితాల్లో మార్పేమీ రాలేదన్నారు. దళితుల భూములు కబ్జాకు గురయ్యాయని ఆరోపించారు. భువనగిరి జిల్లాలోని పలు సమస్యలపై కవిత ప్రభుత్వాన్ని నిలదీశారు. ఎయిమ్స్ భవన నిర్మాణాలను త్వరగా పూర్తి చేయాలని, అందులోని ఉద్యోగాల్లో స్థానికులకే 80 శాతం అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు. ఆలేరులో 100 పడకల ఆసుపత్రి నిర్మాణం, చేనేత కార్మికులకు పెండింగ్‌లో ఉన్న రూ. 50 కోట్ల నిధుల విడుదల, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిల చెల్లింపు వంటి అంశాలపై ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తామని చెప్పారు. రాజకీయాల కోసం కాకుండా, కేవలం జనం సమస్యల పరిష్కారం కోసమే జాగృతి పనిచేస్తుందని, జిల్లా పర్యటనల్లో తేలిన ప్రతి సమస్యను పరిష్కారం అయ్యే వరకు ఫాలో అప్ చేస్తామని ఆమె స్పష్టం చేశారు.




# వాజ్పేయ్కి బీజేపీ నాయకుల ఘన నివాళి

**విశాలభారతి, సికింద్రాబాద్ :**

మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్పేయ్ 100వ జయంతి సందర్భంగా ప్రధాని నరేంద్ర మోడీ పిలుపు మేరకు బీజేపీ నాయకులకు ఆయనకు ఘన నివాళులు అర్పించారు. ఈ మేరకు బుధవారం సికింద్రాబాద్ జేబీఎస్ పార్కులో ఉన్న వాజ్పేయి విగ్రహానికి మల్కాజిగిరి పార్లమెంటు సభ్యులు ఈటల రాజేందర్, బీజే పీ రాష్ట్ర అధ్యక్షులు రామచంద్రరావు, ఉపాధ్యక్షులు బండ కార్తీకా చంద్రారెడ్డి, పలువురు బీజేపీ నాయకులు కొవ్వొత్తు లు వెలిగించి ఘనంగా నివాళులర్పించారు . అనంతరం ఎంపీ ఈటల రాజేందర్, బీజేపీ స్టేట్ చీఫ్ రామచందర్ రావు మా ట్లాడుతూ భరతమాత గర్భించే ముద్దుబిడ్డ అటల్ బిహారీ వాజ్పేయి అన్నారు. జీవితాంతం దేశం కోసం, దేశ సౌభా గ్యం కోసం, అభివృద్ధి కోసం కృషి చేశారని కొనియాడారు. దేశంలో కనెక్టివిటీ పెరగడానికి ,హైవేల నిర్మాణం చేపట్టాడని, ట్రైబ ల్స్ అభివృద్ధి కోసం ఒక మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలని తపన పడిన గొప్ప నాయకుడని అన్నారు. అధికా రంలో ఉన్నా, ప్రతిపక్షంలో ఉన్నా దేశ సౌభాగమే లక్ష్యంగా పనిచేశారని గుర్తు చేశారు. ఆయన జీవితం భావితరాలకు స్ఫూర్తి.. అందుకే ఆయన శతజయంతి ఉత్సవాల సందర్భంగా వాజపేయి ఆశయ సాధన కోసం కృషి చేద్దామని పిలుపు నిచ్చా రు.ఈ కార్యక్రమంలో పలువురు బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

# అవినీతి అమాయకుడు

- తెలంగాణ రవాణా శాఖలో అవినీతి మరోసారి బట్టబయలైంది
- హబూబ్‌నగర్ డీటీసీ కిషన్ నాయక్ కేసు సంచలనంగా మారింది
- ఆదాయానికి మించి ఆస్తులు కూడబెట్టిన కేసులో అరెస్ట్ చేశారు
- ఆస్తుల చిట్టా చూసి ఏసీబీ అధికారులే షాక్ తిన్నారు
- ఏసీబీ అధికారులు ఆయన్ను చంచల్‌గూడ జైలుకు తరలించారు
- సోదాల్లో రూ.250 కోట్లకు పైగా ఆస్తులను గుర్తించారు
- లహరి ఇంటర్నేషనల్ హోటల్‌లో 50 శాతం వాటా ఉంది
- నిజాంపేటలో 31 ఎకరాల వ్యవసాయ భూమి
- రూ.1.37 కోట్ల నగదు, కిలోకు పైగా బంగారు ఆభరణాలు




**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**

తెలంగాణ రవాణా శాఖలో అవినీతి ఎంత లోతుగా పాతుకుపోయిందో మరోసారి బట్టబయలైంది. మహబూబ్‌నగర్ జిల్లా డిప్యూటీ ట్రాన్స్‌పోర్ట్ కమిషనర్ (డీటీసీ) కిషన్ నాయక్ ఆదాయానికి మించి ఆస్తులు కూడబెట్టిన కేసులో ఏసీబీ అధికారులు అరెస్ట్ చేశారు. ఆస్తుల చిట్టా చూసి ఏసీబీ అధికారులే షాక్ తిన్నారు. ఈ కేసులో కిషన్ నాయక్‌ను అరెస్ట్ చేసిన అనంతరం ఏసీబీ కోర్టు 14 రోజుల రిమాండ్ విధించింది. డిసెంబర్ 24, 2025 తెల్లవారుజామున ఆయన్ను చంచల్‌గూడ జైలుకు తరలించారు. సోదాల్లో డాక్యుమెంట్ల ప్రకారం రూ.12.72 కోట్ల విలువైన ఆస్తులు గుర్తించగా, బహిరంగ మార్కెట్ విలువ ప్రకారం ఇవి రూ.200 నుంచి రూ.250 కోట్లకు పైగా ఉంటాయని ఏసీబీ అధికారులు అంచనా వేస్తున్నారు. ఇంత భారీ స్థాయిలో అక్రమాస్తులు బయటపడటం ఏసీబీ చరిత్రలోనే తొలిసారి కావడం గమనార్హం.

ఆదాయానికి మించిన ఆస్తులు కూడబెట్టాడన్న ఫిర్యాదుల నేపథ్యంలో డిసెంబర్ 23 తెల్లవారుజామున ఏసీబీ అధికారులు రాష్ట్రవ్యాప్తంగా ఏకకాలంలో సోదాలు చేపట్టారు. హైదరాబాద్ ఓల్డ్ బోయిన్‌పల్లి ఆర్ఆర్ నగర్ కాలనీలోని కిషన్ నాయక్ నివాసంతో పాటు, ఆయన బంధువులు, సన్నిహితుల ఇళ్లు, మహబూబ్‌నగర్ జిల్లా రవాణా శాఖ కార్యాలయం సహా హైదరాబాద్, రంగారెడ్డి, సంగారెడ్డి, మెదక్, నిజామాబాద్, నారాయణఖేడ్ ప్రాంతాల్లో మొత్తం 12-15 చోట్ల 15 ప్రత్యేక బృందాలతో దాడులు నిర్వహించారు. సోదాల్లో నిజామాబాద్‌లో లహరి ఇంటర్నేషనల్ హోటల్‌లో 50 శాతం వాటా, రాయల్ ఓక్ ఫర్నిచర్ షోరూమ్, అశోక టౌన్‌షిప్‌లో రెండు ఫ్లాట్లు, సంగారెడ్డి జిల్లా నిజాంపేటలో 31 ఎకరాల వ్యవసాయ భూమి, 10 ఎకరాల కమర్షియల్ స్థలం, పాలీహౌస్ షెడ్, రూ.1.37 కోట్ల నగదు, కిలోకు పైగా బంగారు ఆభరణాలు, ఇన్నోవా క్రిస్టా, హోండా సిటీ వంటి లగ్జరీ వాహనాలు వెలుగుచూశాయి. మహబూబ్‌నగర్ డీటీవో కార్యాలయం నుంచి కీలక డాక్యుమెంట్లు, హార్డ్‌డిస్కులను కూడా స్వాధీనం చేసుకున్నారు. ఈ ఆస్తుల్లో చాలా భాగం బినామీల పేర్లపై ఉన్నట్లు ఏసీబీ గుర్తించింది. ముఖ్యంగా కిషన్ నాయక్ ప్రైవేట్ డ్రైవర్ శివశంకర్‌ను ప్రధాన బినామీగా అనుమానిస్తోంది. అల్వాల్‌లోని అతడి నివాసంలో సీసీ కెమెరాలు ఉండగా, అతడి పేరుతో కార్లు, నగదు, స్థలాలు ఉన్నట్లు సమాచారం. దాడుల విషయం తెలిసిన వెంటనే శివశంకర్ కుటుంబంతో సహా పరారయ్యాడు. అతడి కోసం గాలింపు కొనసాగుతోంది.

1994లో అసిస్టెంట్ వెహికల్ ఇన్‌స్పెక్టర్‌గా ఉద్యోగంలో చేరిన కిషన్ నాయక్, బోధన్, మద్నూర్ చెక్‌పోస్ట్, నిజామాబాద్‌లో ఎంవీఐగా, మేడ్చల్, మెహిదీపట్నం ఆర్టీవోగా పనిచేశారు. ఏడాది క్రితం మహబూబ్‌నగర్ డీటీసీగా బాధ్యతలు చేపట్టారు. నెలకు రూ.1-1.25 లక్షల జీతం మాత్రమే ఉన్న అధికారికి వందల కోట్ల ఆస్తులు ఎలా వచ్చాయన్న కోణంలో ఏసీబీ దర్యాప్తు ముమ్మరం చేసింది. అవినీతి నిరోధక చట్టం(ప్రివెన్షన్ ఆఫ్ కరప్షన్ యాక్ట్) సెక్షన్ 13(1)(బి), 13(2) కింద కేసు నమోదు చేశారు. రవాణా శాఖలో లైసెన్సులు, రిజిస్ట్రేషన్లు, ఫిట్‌నెస్ సేవల పేరుతో సాగుతున్న లంచాల దందాపై ఈ కేసు తీవ్ర చర్చకు దారితీసింది. లంచాలు డిమాండ్ చేసే అధికారులపై పౌరులు టోల్ ఫ్రీ నెంబర్ 1064 లేదా వాట్సప్ 9440446106కు ఫిర్యాదు చేయవచ్చని ఏసీబీ అధికారులు స్పష్టం చేశారు. వారి గుర్తింపును పూర్తి రహస్యంగా ఉంచుతామని తెలిపారు.

ఏసీబీ అధికారులు దూకుడు పెంచినా.. రవాణా శాఖ అధికారుల తీరు మారడం లేదు. వరుస సోదాలు నిర్వహిస్తూ అవినీతి పరుల భరతం పడుతున్నా.. అధికారుల అవినీతి మాత్రం కొనసాగుతున్నది. దీంతో రవాణా శాఖపై ఏసీబీ ప్రత్యేక ఫోకస్ పెట్టింది. వరుస దాడులు నిర్వహిస్తుంది. ఈ తనిఖీల్లో ఆదాయం మించిన ఆస్తులు వెలుగులోకి వస్తున్నాయి. దీంతో అవినీతి ఆరోపణలు వస్తుండటంతో ఎవరెవరూ ఉన్నారు.. ఎవరి పనితీరు ఎలా ఉంది.. ఏం చేస్తున్నారనే వివరాలను ఇప్పటికే కొంతమంది నుంచి ఫీడ్ బ్యాక్ తీసుకుంటున్నట్లు విశ్వసనీయ సమాచారం. ఆదాయానికి మించి ఆస్తులు ఉన్న ఒక్కొక్కరిపై దాడులు చేయాలని భావించి ప్లాన్ ప్రకారం ఏసీబీ అధికారులు ముందుకు సాగుతున్నారు. అయితే, ఏసీబీ దగ్గర ఎవరి పేర్లు ఉన్నాయనే దానిపైనా కొంతమంది అధికారులు ఆరా తీస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం.

స్టేట్ ట్రాన్స్ పోర్ట్ అథారిటీ(ఎస్టీఏ) రాష్ట్ర ప్రభుత్వానికి ఆదాయం సమకూర్చే ప్రధాన శాఖల్లో ఒకటి. ఇందులో వాహనాల రిజిస్ట్రేషన్, ఫిట్‌నెస్ తనిఖీ, డ్రైవింగ్ లైసెన్సులు, వాహన ఎక్స్ టెన్షన్ జారీ ప్రధానమైనవి. అయితే, అధికారులు తనిఖీలు, లైసెన్స్ జారీ సమయాల్లోనూ, ప్రైవేట్ బస్సుల యాజమాన్యాల నుంచి సైతం చేతివాటం ప్రదర్శిస్తున్నారనే ఆరోపణలు వస్తున్నాయి. ప్రభుత్వానికి ఆదాయం రాకుండా గండి కొడుతున్నారని విమర్శలున్నాయి. అంతేకాదు కొంతమంది బాధితులు ఏకంగా ఏసీబీ అధికారులను సంప్రదిస్తున్నట్లు సమాచారం. దీంతో వారు రవాణాశాఖపై దృష్టిసారించినట్లు విశ్వసనీయ సమాచారం. ఆదాయానికి మించి ఎవరెవరూ ఆస్తులు కూడబెట్టారనే వివరాలను సేకరించే పనిలో నిమగ్నమయ్యారు. ఎక్కువగా ఆర్టీవో లేదా డీటీసీ, లేదా ఏవో లేదా జేటీసీ ఇలా వివిధ హోదాలో పని చేస్తున్న పలువురిపై నిఘా పెట్టినట్లు సమాచారం. ఆఫీసులనే అడ్డగా చేసుకొని కొందరు అధికారులు అవినీతికి పాల్పడుతూ ఆదాయానికి మించి ఆస్తులు కూడగడుతున్నారనే ఆరోపణలు ఉన్నాయి. కొంతమంది ఆఫీసర్లు ప్రైవేట్ ఏజెంట్లను నియమించుకొని మరీ వసూల్లకు పాల్పడుతున్నారనే ప్రచారం జరుగుతున్నది.

# మేడారం జాతరలో కీలక ఘట్టం ఆవిష్కృతం





**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**

ములుగు జిల్లాలోని మేడారంలో నూతన గద్దెలపై పగిడిద్దరాజు, గోవిందరాజులు కొలువుదీరారు. ఆదివాసీ సంప్రదాయాల ప్రకారం గోవిందరాజును బుధవారం ఉదయం 6 గంటలకు, పగిడిద్దరాజును 9.45 గంటలకు పూజారులు పునఃప్రతిష్ఠించారు. ఈ కార్యక్రమంలో గ్రామీణాభివృద్ధిశాఖ మంత్రి సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర, ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్, జాతర కార్యనిర్వహణాధికారి వీరాస్వామి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా భక్తులను గద్దెల ప్రాంగణంలోకి రానివ్వకుండా పటిష్టంగా భద్రత ఏర్పాట్లు చేపట్టారు. సమ్మక్క సారలమ్మ, పగిడిద్దరాజు, గోవిందరాజు పూజారులు కుటుంబాలతో పాటు హాజరై పూజా కార్యక్రమాలను నిర్వహించారు. మేడారం పునర్నిర్మాణ పనుల్లో భాగంగా పగిడిద్దరాజు, గోవిందరాజుల పునఃప్రతిష్టాపన జరిగింది. ఆదివాసీ సంప్రదాయాలకు అనుగుణంగా ఈ కార్యక్రమాన్ని చేశారు. రహస్యంగా పూజా కార్యక్రమాలు నిర్వహించారు. దీంతో బుధవారం మేడారంలో భక్తులకు వన దేవతల దర్శనాలను మధ్యాహ్నం వరకు నిలిపివేశారు. దర్శనాలకు వచ్చే భక్తులు ఒకరోజు వాయిదా వేసుకోవాలని ఈవో విజ్ఞప్తి చేసినా భక్తులు పోటెత్తారు. మధ్యాహ్నం 2 గంటల తర్వాత నుంచి దర్శనానికి అధికారులు అనుమతించారు. వరంగల్ సీపీ సన్‌ప్రీత్‌సింగ్ మేడారం చేరుకొని సమ్మక్కసారలమ్మలను దర్శించుకున్నారు. "ఆదివాసీ జీవన విధానం, సమ్మక్కసారలమ్మ చరిత్ర. మా అస్థిత్వాలు ఇవన్నీ కూడా శిలలపై చెక్కడం జరిగింది. దీని వల్ల భవిష్యత్తులో మా అస్థిత్వాన్ని ఎవరు ఆక్రమణ చేయకుండా ఇవన్నీ ఉన్నాయి. ఈ అభివృద్ధి పనులను సీఎం రేవంత్ రెడ్డి ఒక యజ్ఞంలా చేస్తున్నారు. కొంతమందికి ఇవన్నీ నచ్చక మా దేవుళ్లను కించపరిచే విధంగా మాట్లాడుతున్నారు. అది తప్పు. ప్రకృతి ఎంత బలంగా ఉంటుందో మా దేవుళ్ల ఆశీర్వాదాలు అలాంటివని మంత్రి సీతక్క అన్నారు

మేడారం సమ్మక్కసారలమ్మ మహా జాతరను ఈసారి సరికొత్త రూపుతో వైభవంగా నిర్వహించేందుకు తెలంగాణ ప్రభుత్వం ఉపక్రమించింది. జనవరి 28 నుంచి 31 వరకు జరిగే జాతరకు తెలంగాణతోపాటు పొరుగు రాష్ట్రాల నుంచి దాదాపు కోటి మందికి పైగా భక్తులు తరలి వస్తారని అంచనా ఉంది. ఈసారి ఎప్పుడూ కల్పించే తాత్కాలిక సౌకర్యాలతోపాటు శాశ్వత నిర్మాణాలపై ప్రభుత్వ యంత్రాంగం దృష్టి సారించింది. ఎన్నడూ లేనివిధంగా భారీగా రూ.251 కోట్లతో మేడారం అభివృద్ధికి శ్రీకారం చుట్టింది. వనదేవతల గద్దెల విస్తరణ ఇక్కడ ప్రత్యేక ఆకర్షణగా నిలవనుంది. ఈ పనులకే రూ.101 కోట్ల నిధులను ఖర్చు చేస్తోంది. ఆలయంలో గద్దెల ప్రాంగణాన్ని చారిత్రక కట్టడాల మాదిరిగా పటిష్ఠంగా ఉండేలా పూర్తిగా రాతితో పునర్నిర్మిస్తున్నారు. 46 పిల్లర్లతో 271 చదరపు మీటర్ల విస్తీర్ణంలో ఈ ప్రాకారం ఆకర్షణీయంగా ఉండనుంది. వీటి మధ్య 40 అడుగుల వెడల్పుతో మూడు, 30 అడుగుల వెడల్పుతో ఐదు స్వాగత తోరణాలను ఏర్పాటు చేస్తున్నారు. గద్దెల ప్రాంగణానికి ఎదుట 50 అడుగుల వెడల్పున భారీ ప్రధాన స్వాగత తోరణం ఉంటుంది. పగిడిద్దరాజు, గోవిందరాజు గద్దెలను సమ్మక్కసారలమ్మ గద్దెలు ఉండే వరుసలోకి మార్చారు. భక్తులంతా ఒక వరుసలో దర్శనానికి వెళ్లేలా సౌకర్యంగా ఉండేలా ఈ ఏర్పాటు చేస్తున్నారు. వృత్తాకారంలో ఉండే గద్దె చుట్టూ 8 స్తంభాలు, మధ్యలో వెదురు బొంగులతో పనులను చేస్తున్నారు.ఆలయం ప్రధాన స్వాగత తోరణంపై సమ్మక్క వంశీయుల చరిత్ర తెలిపే విధంగా 59 బొమ్మలు చెక్కారు. వన దేవత సమ్మక్కది రాయి బందానీ 5వ గొట్టు వంశం. వీరి ఇంటి దైవమైన ఒక కొమ్ము ఉండే దుప్పి రెండువైపులా అడవి దున్న కొమ్ములు, నెమలి ఈకలను స్వాగత తోరణానికి అగ్రభాగాన చెక్కారు. మిగతా శిలలపై 3, 4, 5, 6, 7, గొట్టుల వంశీయుల చరిత్ర, వారు పూజించిన జంతువులు, జీవనశైలిని స్పష్టంగా తెలిపే చిత్రాలను చెక్కారు. డాక్టర్ హరిప్రసాద్ ఆధ్వర్యంలో 250 మంది శిల్పులు పనిచేశారు. స్థపతులు ఈమని శివనాగిరెడ్డి, డాక్టర్ మోతీలాల్ పర్యవేక్షిస్తున్నారు. సమ్మక్కసారలమ్మ ఆర్కియాలజీ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్‌కు చెందిన 15 మంది విద్యార్థులు ఈ చిత్రాల రూపకల్పన చేయడానికి సాయం అందించారు. ఇది తమ 15 ఏళ్ల శ్రమ అని రీసెర్చ్ సెంటర్ వ్యవస్థాపకులు డాక్టర్ మైపతి అరుణ్ తెలిపారు. గద్దెల ప్రాంగణానికి సమీపంలో ఇదివరకు ఉన్న చెట్లను దాదాపు తొలగించకుండానే అభివృద్ధి పనులు చేపట్టారు. పునర్నిర్మాణం తర్వాత వనదేవతల పూజల్లో విశిష్టత కలిగిన బండారి, మర్రి, వెదురు, బూరుగ, వేప, ఇప్ప, కస్తు వంటి 12 రకాల చెట్లు, 140 రకాల ఆయుర్వేద మొక్కలు నాటనున్నారు.

మేడారం చేరుకునే మార్గంలో ఇరుకుగా ఉన్న రోడ్లు, వంతెనలను విస్తరించారు. గ్రామాల్లో రెండులేన్లుగా ఉన్న రోడ్లను నాలుగులేన్లుగా మార్చారు. స్థానికంగా డ్రైనేజీ, సీసీ రోడ్లు నిర్మించారు. జంపన్న వాగుకు వెళ్లే మార్గాలను అభివృద్ధి చేసి, వాగు ఒడ్డును సుందరీకరించారు. నిరంతర విద్యుత్తు కోసం అదనంగా సబ్‌స్టేషన్లు ఏర్పాటు చేస్తున్నారు. ప్రాంగణం బయట క్యూలైన్లు, వాటికి రేకులతో పైకప్పు వేయనున్నారు. సీఎం రేవంత్‌రెడ్డి అప్పగించిన బాధ్యతల మేరకు.. వరంగల్ జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తరచూ పనులను పరిశీలిస్తూ.. అధికారులతో సమీక్షలు నిర్వహిస్తున్నారు. పనులు వేగంగా పూర్తి చేసేలా ఆదేశాలిస్తున్నారు. మంత్రులు సీతక్క, సురేఖ సైతం ఎప్పటికప్పుడు పనుల పరిశీలన చేస్తున్నారు.

# బరాబర్ కాంగ్రెస్ ఎమ్మెల్యేనే.!

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**

తెలంగాణ రాష్ట్ర రాజకీయాల్లో పార్టీ ఫిరాయింపుల అంశం కలకలం రేపుతున్న సంగతి తెలిసిందే. ఇప్పటికే ఐదుగురు ఎమ్మెల్యేల ఫిరాయింపుల విషయంలో స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ కీలక ప్రకటన చేసిన సంగతి తెలిసిందే. మరో ఐదుగురిపై స్పీకర్ తన నిర్ణయాన్ని ప్రకటించాల్సి ఉంది. రేపోమాపో ఆ ఐదుగురు ఎమ్మెల్యేల భవితవ్యంపై స్పీకర్ తన నిర్ణయాన్ని ప్రకటించే అవకాశం ఉందంటూ ప్రచారం జరుగుతున్న వేళ ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ కీలక ప్రకటన చేశారు. తాను కాంగ్రెస్ పార్టీలోనే ఉన్నానని స్పష్టం చేశారు. ఫిరాయింపు ఎమ్మెల్యేలు ఎవరు, వారు ప్రస్తుతం ఏ పార్టీలో ఉన్నారు, అన్న విషయాలు తనకు తెలియవని దానం నాగేందర్ చెప్పుకొచ్చారు. కాంగ్రెస్ పార్టీలోనే కొనసాగుతున్నట్లు దానం నాగేందర్ కీలక ప్రకటన చేశారు. నేను ఏ పార్టీలో ఉంటే ఆ పార్టీ గెలుస్తుంది అని దానం నాగేందర్ చెప్పుకొచ్చారు. ఇకపోతే జీహెచ్ఎంసీ ఎన్నికలపైనా కీలక వ్యాఖ్యలు చేశారు. రాబోయే జీహెచ్ఎంసీ ఎన్నికల్లో కాంగ్రెస్, ఎంఐఎం కలిసి మొత్తం 300 డివిజన్లలో విజయం సాధిస్తాయని ధీమా వ్యక్తం చేశారు.కాంగ్రెస్ పార్టీ తరపున గ్రేటర్ హైదరాబాద్ అంతటా విస్తృతంగా ప్రచారం చేస్తానని..కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్తానని దానం నాగేందర్ చెప్పుకొచ్చారు. ఫిరాయింపు ఆరోపణలు ఎదుర్కొంటున్న ఎమ్మెల్యేలు అంతా తాము బీఆర్ఎస్ పార్టీలోనే ఉన్నామని...బీఆర్ఎస్ సభ్యత్వం ఉంది అని చెప్పుకుంటున్న తరుణంలో అందుకు భిన్నంగా దానం నాగేందర్ కీలక వ్యాఖ్యలు చేశారు. తాను కాంగ్రెస్ పార్టీలోనే ఉన్నానని...ఇకపై కాంగ్రెస్ పార్టీలోనే కొనసాగుతానని దానం నాగేందర్ ప్రకటించడం ప్రాధాన్యత సంతరించుకుంది.



ఇకపోతే గత అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థిగా పోటీ చేసి గెలుపొందిన దానం నాగేందర్ అనంతరం జరిగిన రాజకీయ పరిణామాల నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరడం..లోక్‌సభ ఎన్నికల్లో సికింద్రాబాద్ పార్లమెంట్ నుంచి పోటీ చేసి ఓడిపోయిన సంగతి తెలిసిందే.ఫిరాయింపు అంశంపై విచారణ జరిపితే దానం నాగేందర్ అడ్డంగా దొరికిపోతారు. పార్టీ మారినందునే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేసింది పక్కా తెలుస్తోంది. ఈ క్రమంలో విచారణ జరిపితే దానం నాగేందర్‌పై అనర్హత వేటు పడే అవకాశం ఉంది. ఈ విషయం తెలుసుకునే దానం నాగేందర్ ఈ వ్యాఖ్యలు చేసినట్లు తెలుస్తోంది. ఎలాగూ స్పీకర్ విచారణ చేపడితే సాక్ష్యాలతో సహా దొరికిపోయే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో తాను కాంగ్రెస్ పార్టీలోనే ఉన్నానని బహిరంగంగా ప్రకటించినట్లు తెలుస్తోంది.

మరోవైపు ఎమ్మెల్యే దానం నాగేందర్ తాను కాంగ్రెస్ పార్టీలోనే కొనసాగుతానంటూ చేసిన వ్యాఖ్యలపై రాజకీయ వర్గాల్లో ఆసక్తికర చర్చ జరుగుతుంది. దానం నాగేందర్‌కు కాంగ్రెస్ పార్టీ నుంచి బలమైన హామీ లభించింది అని అందుకే ఇలాంటి వ్యాఖ్యలు చేశారని చర్చ జరుగుతుంది. ఒకవేళ ఖైరతాబాద్ అసెంబ్లీ నియోజకవర్గానికి ఉప ఎన్నికలు వస్తే దానం నాగేందర్‌ను కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా బరిలోకి దించే అవకాశం ఉంది. ఒకవేళ దానం నాగేందర్‌ను బరిలో దించని పక్షంలో దివంగత పీజేఆర్ కుమార్తె విజయారెడ్డిని బరిలోకి దించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. విజయారెడ్డికి టికెట్ ఇస్తే దానం నాగేందర్‌ను ఎమ్మెల్సీని చేసి మంత్రిగా కేబినెట్లోకి తీసుకునే అవకాశం ఉన్నట్లు ప్రచారం జరుగుతుంది.అయితే ఇది ప్రచారమా? లేక ఏం జరుగుతుందో అనేది తెలియాలంటే మరి కొన్ని రోజులు వేచి చూడాల్సిందే.

ఇదిలా ఉంటే దానం నాగేందర్ ఎమ్మెల్యే పదవికి రాజీనామా పై కొంత కాలంగా చర్చ జరుగుతోంది. బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరిన ఎమ్మెల్యే దానం నాగేందర్ రాజీనామా చేసే ఆలోచనలో ఉన్నారని జోరుగా ప్రచారం జరుగుతుంది. ఇప్పటికే అనర్హత పిటీషన్ పై విచారణ కోసం స్పీకర్ తాజాగా మరోసారి దానం నాగేందర్‌కు నోటీసు జారీ చేశారు. ఇదే సమయంలో ఢిల్లీలో పార్టీ ముఖ్య నేతలతో దానం నాగేందర్ చర్చలు జరుపుతున్నారు. లీగల్ టీమ్‌తో చర్చిస్తున్నారు. ఈ సందర్భంగా దానం నాగేందర్ రాజీనామాకు సిద్ధమేనంటూ ప్రకటించారు.ఉప ఎన్నిక తరువాత కీలక పదవి పైనా దానం నాగేందర్‌కు హామీ లభించినట్లు సమాచారం. బీఆర్ఎస్ టికెట్‌పై గెలిచిన దానం.. లోక్‌సభ ఎన్నికల్లో సికింద్రాబాద్ నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసి ఓడిపోయారు.దీంతో ఆయన పార్టీ మారినట్లుగా స్పష్టమైన ఆధారం ఉన్నట్లయింది.

తెలంగాణ రాష్ట్ర రాజకీయాల్లో ఫిరాయింపు ఎమ్మెల్యేల అంశం కలకలం రేపుతున్న సంగతి తెలిసిందే. ఈ సందర్భంగా దానం నాగేందర్ కీలక వ్యాఖ్యలు చేశారు. దానం నాగేందర్ రాజీనామాలు చేయడం, గెలవడం తన రక్తంలోనే ఉందని...ఎన్నికల్లో పోటీ చేయడం తనకు కొత్తేమీ కాదు అని ఎమ్మెల్యే దానం నాగేందర్ చెప్పుకొచ్చారు. అనర్హత వేటు అంశంపై ప్రస్తుతం విచారణ జరుగుతుందని.. రేవంత్ నాయకత్వం రాష్ట్రానికి అవసరం ఉందని మాజీమంత్రి, ఎమ్మెల్యే దానం నాగేందర్ చెప్పుకొచ్చారు.

# కేసీఆర్ చరిత్ర ఖతం





( మొదటిపేజీ తరువాయి )

రాష్ట్రంలో సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ అంశంపై రేవంత్ రెడ్డి తీవ్రంగా స్పందించారు. సొంత చెల్లెలి భర్త ఫోన్‌ను కూడా ట్యాపింగ్ చేశారని వాళ్లింటి ఆడబిడ్డే చెబుతోందని, సొంత కుటుంబానికే సమాధానం చెప్పుకోలేని కేటీఆర్ తనకు సవాల్ విసరడం హాస్యాస్పదమని ఎద్దేవా చేశారు. బీఆర్ఎస్ నేతల బెదిరింపులకు తాము భయపడే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. 'కేటీఆర్ నువ్వెంత.. నీ స్థాయి ఎంత..? ఆస్తి కోసం సొంత చెల్లిని మెడలు పట్టుకొని బయకు నెట్టేశావ్.. ఆమెకు సమాధానం చెప్పలేని వాడివి నాకు సవాల్ విసురుతవా..? నీ లాగులో తొండలు విడిచి కొడతా.. మీ నాయనను అడుగు నా గురించి చెబుతాడు. అమెరికాలో బాత్రూంలు కడిగినట్టు అనుకున్నావా.. నాతో మాట్లాడడం అంటే..' అని సీఎం రేవంత్ రెడ్డి విరుచుకపడ్డారు.

బీఆర్ఎస్ నేతలు చేస్తున్న వ్యాఖ్యలపై రేవంత్ రెడ్డి మండిపడుతూ.. 'తోలు తీస్తాం' అనే మాటలకు భయపడబోమని, తమ తోలు సంగతి చూసుకోకముందే ప్రజలే మీ సంగతి చూస్తారని హెచ్చరించారు. అభివృద్ధి పనుల శంకుస్థాపనలో భాగంగా కొడంగల్ పర్యటనలో ఉన్న రేవంత్ రెడ్డి, తన సొంత గడ్డ మీద నుంచి కేసీఆర్ కుటుంబానికి బలమైన రాజకీయ హెచ్చరికలు జారీ చేశారు. కొడంగల్ నియోజకవర్గాన్ని కేవలం రాష్ట్రానికే కాకుండా, దేశానికే ఒక ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతానని ఆయన ఆకాంక్షించారు. బుధవారం నారాయణపేట జిల్లా కొస్గిలో పర్యటించిన ఆయన, ఇటీవల ఎన్నికైన నూతన సర్పంచ్‌లను ఆత్మీయంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో సీఎం ప్రసంగిస్తూ.. గ్రామ స్వరాజ్యం, గ్రామీణాభివృద్ధిపై తనకున్న స్పష్టమైన విజన్‌ను పంచుకున్నారు.

మహాత్మా గాంధీ చెప్పినట్లుగా దేశ పునాదులు గ్రామాల్లోనే ఉన్నాయని సీఎం రేవంత్ రెడ్డి గుర్తు చేశారు. గ్రామాలు అభివృద్ధి చెందినప్పుడే దేశం నిజమైన ప్రగతిని సాధిస్తుందని ఆయన స్పష్టం చేశారు. 'నిజమైన పాలన అంటే కేవలం అధికార పీఠంపై కూర్చోవడం కాదు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు చిట్టచివరి నిరుపేదకు అందినప్పుడే అది నిజమైన ప్రజాస్వామ్య పాలన అనిపించుకుంటుంది' అని ఆయన పేర్కొన్నారు. కొడంగల్‌ను ఆదర్శంగా నిలబెట్టడంలో కృషి చేసిన నాయకులను ఆయన ఈ సందర్భంగా ప్రత్యేకంగా అభినందించారు.

నియోజకవర్గ ప్రజలకు, కార్యకర్తలకు ఎలాంటి సమస్య వచ్చినా పరిష్కరించడానికి తన సోదరుడు తిరుపతి రెడ్డి ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటారని సీఎం భరోసా ఇచ్చారు. నియోజకవర్గంలోని ప్రతి గ్రామం, తండాకు రోడ్ల సౌకర్యం కల్పిస్తామని హామీ ఇచ్చారు. గుడి, బడి, తాగునీరు వంటి కనీస వసతులతో పాటు, అర్హులైన ప్రతి పేదవాడికి ఇళ్లు, రేషన్ కార్డులు అందజేస్తామని వివరించారు. నిరుద్యోగ సమస్య పరిష్కారానికి ఇండస్ట్రియల్ పార్కులను అభివృద్ధి చేసి, స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు మెరుగుపరుస్తామని తెలిపారు.


రాజకీయాలకు అతీతంగా గ్రామాలను అభివృద్ధి చేయాలని సీఎం పిలుపునిచ్చారు. 'వేరే పార్టీ నుంచి గెలిచారనే వివక్ష ఎక్కడా చూపించకూడదు. చిన్న చిన్న విభేదాలు ఉంటే పక్కన పెట్టి గ్రామాభివృద్ధి కోసం సర్పంచ్‌లు పని చేయాలి' అని హితవు పలికారు. ఇదే క్రమంలో పంచాయతీలకు నిధుల విడుదలపై కీలక ప్రకటన చేశారు. స్పెషల్ డెవలప్‌మెంట్ ఫండ్ నుంచి చిన్న గ్రామాలకు రూ. 5 లక్షలు, పెద్ద గ్రామాలకు రూ. 10 లక్షల చొప్పున త్వరలోనే మంజూరు చేస్తామన్నారు. ఎమ్మెల్యేలు, మంత్రులతో సంబంధం లేకుండా నేరుగా ప్రతి పంచాయతీకి నిధులు అందేలా చూస్తామని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. గ్రామాల్లో ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకుని, ప్రజా సేవలో నిమగ్నం అవ్వాలన్నారు.

## కాంగ్రెస్‌ను బొంద పెట్టడం ఖాయం

( మొదటిపేజీ తరువాయి )

.అడ్డంగా దొరికిపోవడం..ఆగమాగం కావడం.. అడ్డదిడ్డంగా వాగడం నీకు అలవాటే కదా!'అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మండిపడ్డారు.

'నీటి హక్కులపై రాజీపడ్డ నీ నిర్వాకాన్ని బయటపెడితే తట్టుకోలేక చిల్లర డైలాగ్లతో చిందులు తొక్కుతున్నావు. విధ్వంసక పాలనతో ప్రజలను చావ గొడుతున్నవు...వికృత మనస్తత్వంతో చావులు కోరుతున్నవు. సభ్యత, సంస్కారంలేని నీచమైన నీ వాగుడును చూసి జనం చీదరించుకుంటున్నా ఛీకొడుతున్నా ఇంకా మారవా ?'అంటూ కేటీఆర్ ధ్వజమెత్తారు. 'పట్టపగలు నోట్ల కట్టలతో దొరికిపోయిన ఓటుకు నోటు దొంగవు నీవు అదే నీ స్థాయి!. పనికిమాలిన శపథాలు చేయడం..పత్తాలేకుండా పారిపోవడం నీకు వెన్నతో పెట్టిన విద్య!. శాసన సభలో...జనసభలో ప్రతిచోటా కాంగ్రెస్ జల ద్రోహాన్ని ఎండగడతాం!'అని అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హెచ్చరించారు. 'పోరాడి సాధించుకున్న స్వరాష్ట్రానికి నష్టం జరుగుతుంటే చూస్తు వూరుకోం...



పౌరుషంగల్ల బిడ్డలం ప్రశ్నిస్తాం. ఆత్మగౌరవం లేని ఢిల్లీ బానిసలం కాదు మేము రైతన్నల హక్కులకు భంగం కలిగితే భగ్గున మండుతాం అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మండిపడ్డారు. 'తిట్లు.. బూతులతో డైవర్షన్ డ్రామాలు ,తమాషాలు ప్రతీ సారి నడవవ్ జనం అన్నీ గమనిస్తున్నారు. సందర్భం వచ్చినప్పుడు తొక్కి నారతీస్తారు. 2028లో తెలంగాణ ప్రజలు కాంగ్రెస్ పార్టీని బొంద పెట్టడం ఖాయం. మళ్లా వందేండ్ల దాకా పుట్టగతులు లేకుండా పాతిపెట్టడం తథ్యం!'అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి రెండేళ్లు అయ్యింది. ఈ రెండేళ్లలో ఏమైనా అన్నానా ఎవరి మీదనైనా కేసులు పెట్టానా?బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, మంత్రులు, ఎంపీలు ఎన్నో ఘోరాలు, అక్రమాలు, అన్యాయాలు చేశారు.కానీ వారందరినీ చూసి చూడనట్లుగా వదిలేశా. ఒక్కడిపైనా కేసుపెట్టలేదు. వారి లెక్క దేవుడు సరిచేస్తాడు అని చెప్పుకొచ్చారు. మరోవైపు కేసీఆర్ మీడియా ముందుకు వచ్చి చూస్తా, తోలు తీస్తా, తాటతీస్తా అంటున్నాడు. 'రా బిడ్డా రా... కొడంగల్ నుంచే చెప్తా. 3 రోజుల నుంచి ఈ అంశంపై మాట్లాడలేదు. కొడంగల్ నుంచి చెప్తున్నాను. మైకు ముందుకు వస్తులే దాక్కున్నాడు అని కేటీఆర్ చెప్తున్నాడు. నీయవ్వ నీ ముఖం ఎప్పుడైనా అద్దంలో చూసుకున్నావా...? పేడమూతి బోడిలింగం. నువ్వెంత నీ స్థాయిఎంత?. నువ్వా నా గురించి మాట్లాడేది. అయ్యపేరు చెప్పి బతికేటోడివి నువ్వు. ఆంధ్రాలో విజయవాడ, గుంటూరులో చదువుకున్న నువ్వు తెలంగాణ గురించి నీకేమి తెలుసు.నువ్వా మా పౌరుషం గురించి మాట్లాడేది. నువ్వు కాదు నీ జాతిని అంతా తీసుకుతెచ్చుకో. ఎక్కడకు రావాలో చెప్పు. మా ఊరు వస్తావా...నీ ఊరు రావాలా.. కొడంగల్ వస్తావా...గజ్వేల్ వస్తావా నేను రావడానికిసిద్ధం. ఎవడు భయపడుతున్నాడో సంగతి తేలుస్తాం'అంటూ స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు.'గతంలో గజ్వేల్ కొచ్చి చూడు అని సవాల్ విసిరాడు కేసీఆర్. గజ్వేల్‌కు లక్షలాది మంది కార్యకర్తలతో వెళ్లాం. నెత్తిమీద కాలేసి తొక్కితే ఇప్పటి వరకు తేలలేదు. పాతాళానికి పోయిండు'అని సీఎం రేవంత్ రెడ్డి ధ్వజమెత్తారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ నా తోలు తీశాడంట అందుకే నీవు తోలు తీసిన కోడిలా నేను ప్రమాణ స్వీకారం చేసిన రోజే బాత్రూంలో వడి సడుగులు ఇరగ కొట్టుకున్నా నన్ను విమర్శిస్తున్నాడు. అమెరికాల బాత్రూంలో కడిగినోడు.. చెల్లెలుకు సారే పెట్టనోడు పెద్ద పెద్ద మాటలు మాట్లాడుతుండు అంటూ మండిపడ్డారు. తన గురించి కేసీఆర్ ఫ్యామిలీకి ఇంకా తెలియదు అని ధ్వజమెత్తారు. నల్లమల అడవుల నుంచి వచ్చా. జెడ్పీటీసీ, ఎమ్మెల్సీ ,ఎమ్మెల్యే,ఎంపీ, ముఖ్యమంత్రిని అయ్యా..బిడ్డా దుక్కి దున్నినా...రైతు బిడ్డను.నన్ను గెలకవద్దు. మీరు నన్ను ఏమి చేయలేరు అంటూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు.

# నింగిలోకి 'బాహుబలి'

- ఇస్రో మరో అద్భుత ఘనతను తన ఖాతాలో వేసుకుంది
- బ్లూబర్డ్ బ్లాక్-2 ఉపగ్రహాన్ని విజయవంతంగా కక్ష్యలో ప్రవేశపెట్టింది
- సతీష్ ధవన్ స్పేస్ స్టేషన్ నుంచి ఈ ప్రయోగం చేపట్టారు
- శాటిలైట్‌ను స్వదేశీ టెక్నాలజీతో రూపొందించారు
- అంతరిక్షం నుంచి 4జీ, 5జీ బ్రాడ్‌బ్యాండ్ సేవలను అందిస్తుంది
- అత్యంత బరువైన ఉపగ్రహంగా ఇది రికార్డు సృష్టించింది






**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**


భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ ( ఇస్రో) మరో అద్భుత ఘనతను తన ఖాతాలో వేసుకుంది. స్వదేశీ పరిజ్ఞానంతో రూపొందించిన అత్యంత శక్తివంతమైన బాహుబలి రాకెట్ (ఎల్‌వీఎం3 ఎం6) ద్వారా బుధవారం ఉదయం అమెరికాకు చెందిన బ్లూబర్డ్ బ్లాక్2 భారీ ఉపగ్రహాన్ని విజయవంతంగా కక్ష్యలో ప్రవేశపెట్టింది. ఆంధ్రప్రదేశ్ శ్రీహరికోటలోని సతీష్ ధవన్ స్పేస్ స్టేషన్ రెండో ప్రయోగ వేదిక నుంచి బుధవారం ఉదయం 8:55 గంటలకు ఈ ప్రయోగం చేపట్టారు. అమెరికాకు చెందిన ఏఎస్‌టీ స్పేస్‌మొబైల్ తయారు చేసిన 6,100 కిలోల బరువు ఉన్న ఈ బ్లూబర్డ్ బ్లాక్2 శాటిలైట్‌ను.. భారత స్వదేశీ టెక్నాలజీతో రూపొందించిన ఎల్‌వీఎం3ఎం6 వాహకనౌక.. నింగిలోకి తీసుకెళ్లింది. భారత గడ్డ మీది నుంచి ప్రయోగించిన అత్యంత బరువైన ఉపగ్రహంగా ఇది రికార్డు సృష్టించింది. ఈ బ్లూబర్డ్ శాటిలైట్ ప్రపంచవ్యాప్తంగా టెలికాం రంగంలో పెను మార్పులను తీసుకురానున్నట్లు ఇస్రో వర్గాలు వెల్లడించాయి. ఇక ఎలాంటి స్పెషల్ డివైజ్‌లు పరికరాలు లేకుండానే సాధారణ స్మార్ట్‌ఫోన్‌లకు నేరుగా అంతరిక్షం నుంచి 4జీ, 5జీ బ్రాడ్‌బ్యాండ్ సేవలను ఈ బ్లూబర్డ్ శాటిలైట్ అందిస్తుంది. ఇది అంతరిక్షంలో దాదాపు 2400 చదరపు అడుగుల విస్తీర్ణంలో తన యాంటెన్నాలను కలిగి ఉంటుంది. ఇది భూమికి దిగువ కక్ష్యలోనే అతిపెద్ద కమర్షియల్ కమ్యూనికేషన్ వ్యవస్థ కావడం విశేషం.

షెడ్యూల్ ప్రకారం ఉదయం 8:54 గంటలకే ఈ ప్రయోగం జరగాల్సి ఉంది. కానీ ఇది 90 సెకన్ల పాటు ఆలస్యమైంది. అంతరిక్షంలో అప్పటికే తిరుగుతున్న ఇతర ఉపగ్రహాలు లేదా శకలాలతో ఢీకొనే ప్రమాదం ఉందని గుర్తించిన ఇస్రో శాస్త్రవేత్తలు.. ముందు జాగ్రత్తగా ఈ ప్రయోగాన్ని కొద్దిసేపు వాయిదా వేసి 8:55:30 గంటలకు రాకెట్‌ను నింగిలోకి పంపించారు. భారత బాహుబలి రాకెట్ నింగిలోకి విజయవంతంగా చేరడంపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ హర్షం వ్యక్తం చేశారు. భారత అంతరిక్ష రంగంలో ఇదొక గొప్ప మైలురాయి అని అభివర్ణించారు. ఆత్మనిర్భర్ భారత్ స్ఫూర్తికి ఇది నిదర్శనమని.. భారత శాస్త్రవేత్తల కృషి గర్వకారణమని కొనియాడారు. ఇది ఎల్‌వీఎం3 రాకెట్ మూడో పూర్తి వాణిజ్య ప్రయోగమని.. ఇస్రో ఛైర్మన్ డాక్టర్ వి. నారాయణన్ వెల్లడించారు. 52 రోజుల స్వల్ప వ్యవధిలోనే 2 భారీ ప్రయోగాలను చేపట్టడం.. ఇస్రో సామర్థ్యానికి నిదర్శనమని పేర్కొన్నారు. నవంబర్ 2వ తేదీన సీఎంఎస్03 ప్రయోగాన్ని చేపట్టింది. ఇదే ఎల్‌వీఎం3 రాకెట్ గగన్‌యాన్ మిషన్‌కు కూడా పునాది అని ఇస్రో ఛైర్మన్ తెలిపారు. ఈ ఎల్‌వీఎం3 రాకెట్ 43.5 మీటర్ల ఎత్తు.. 640 టన్నుల బరువు కలిగి ఉంటుంది. ఈ రాకెట్‌లో మూడు ఇంజిన్లు ఉంటాయి. మొదటి దశలో ఘన, రెండో దశలో ద్రవ, మూడో దశలో క్రయోజెనిక్ ఇంజిన్లు ఉంటాయి. గతంలో వన్‌వెబ్ ఉపగ్రహాలను మోసుకెళ్లిన రికార్డును అధిగమించి.. ఇప్పుడు 6.1 టన్నుల భారంతో అగ్రస్థానంలో నిలిచింది.

ఇంతకుముందు ప్రయోగించిన అయిదు మోడళ్ల కంటే కూడా 10 రెట్లు ఎక్కువ బ్యాండ్‌విడ్త్‌ను అందిస్తుంది. 5,600 పైగా సిగ్నల్ సెల్స్‌ను అందిస్తుంది. సాధారణ మొబైల్ స్మార్ట్ ఫోన్లకు కూడా నేరుగా కనెక్టివిటీని అందిస్తుంది. దీనికోసం వినియోగదారులకు ఎలాంటి అదనపు ఇన్‌స్టాలేషన్ లేదా అప్‌గ్రేడ్‌లు అవసరం లేదు. ఈ ఉపగ్రహం సెకనుకు 120 మెగాబిట్స్ గరిష్ట వేగాన్ని అందిస్తుంది. ఇది 4జీ, 5జీ నెట్‌వర్క్‌ల ద్వారా వాయిస్, మెసేజింగ్, వేగవంతమైన డేటా బదిలీలు, నిరంతరాయ వీడియో స్ట్రీమింగ్‌కు సరిపోతుంది. బ్లూబర్డ్ బ్లాక్ 2 ప్రధాన ఉద్దేశం.. అమెరికాను పూర్తిగా కవర్ చేయడం. అనంతరం దశలవారీగా ప్రపంచవ్యాప్తంగా కనెక్టివిటీని అందిస్తుంది. గ్రామీణ ప్రాంతాలు, సముద్ర జలాలు, విమాన ప్రయాణాల్లో సాంప్రదాయ సెల్యులార్ నెట్‌వర్క్‌లు అందించలేని కవరేజ్ అంతరాలను ఇది పూరిస్తుంది.ఇప్పటివరకు ఇస్రో ప్రయోగించిన అత్యంత బరువైన ఈ పేలోడ్ లల్లో ఇదీ ఒకటి. అలాగే, లియో కక్ష్యలో ఇప్పటివరకు అతిపెద్ద కమర్షియల్ కమ్యూనికేషన్ ఉపగ్రహంగా నిలవనుంది. బ్లూబర్డ్ బ్లాక్ 2 విజయవంతం కావడంతో కమ్యూనికేషన్ల ముఖచిత్రం ఇకపై మారుతుంది.

# పెండింగ్ ప్రాజెక్టులపై ఫైటింగా..?

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**



గత రెండు రోజులుగా టీవీ చానళ్లలో, పత్రికల్లో పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకంపై అటు బీఆరెస్ నాయకులు, ఇటు కాంగ్రెస్ నాయకులు పోటాపోటీగా విమర్శలు చేసుకుంటున్నారు. మీరేం చేశారని ఒకరు ప్రశ్నిస్తే.. మీరు చేసింది ఏంటని మరొకరు దుమ్మెత్తుతున్నారు. నిజానికి కృష్ణా జలాల్లో తెలంగాణ వాటా 299 టీఎంసీలు. అది తాత్కాలిక వాటా అయినా, శాశ్వత వాటా అయినా మొత్తానికి ఖరారు చేసిన కేటాయింపులే. కానీ.. చట్టపరంగా దక్కిన ఈ నీటి వాటాను వినియోగించుకోవడంలో తెలంగాణ పాలకులు పూర్తిగా విఫలమయ్యారని సాగునీటిపారుదల నిపుణులు అంటున్నారు. తమ వైఫల్యాన్ని కప్పిపుచ్చుకునేందుకు.. మీ పాలన తప్పంటే... మీ పాలనే తప్పంటూ ఒకరిపై మరొకరు ఘాటు విమర్శలు చేసుకుంటూ ప్రజలను పిచ్చివాళ్లను చేస్తున్నారన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. కృష్ణా జలాల వాడకం విషయంలో కాంగ్రెస్, బీఆరెస్ మధ్య షాడో ఫైట్ నడుస్తోందని అంటున్నారు. 201415 నీటి సంవత్సరం నుంచి 202425 నీటి సంవత్సరం వరకు ఏ ఒక్క ఏడాది కూడా తమకు కేటాయించిన జలాల్లో కనీసం 90 శాతం కూడా తెలంగాణ వినియోగించుకోలేదు. 201617 నీటి సంవత్సరంలో మాత్రమే 45.50 శాతం నీటిని వినియోగించుకున్నారు. ఇంకో విచిత్రమైన విషయం ఏమంటే..ఏపీ పాలకులు ఏ ఒక్క నీటి సంవత్సరంలో కూడా 54.5 శాతానికి తక్కువ కాకుండా జలాలను సద్వినియోగం చేసుకుని ముందు వరుసలో ఉన్నారు. తద్వారా పచ్చటి పైర్లతో రైతులకు చేతినిండా పని కల్పిస్తున్నారు. కృష్ణా నదిలో నీటి లభ్యత ఆధారంగా ఆంధ్రప్రదేశ్‌కు 512 టీఎంసీలు, తెలంగాణ కు 299 టీఎంసీల నీటి కేటాయింపులు తాత్కాలికంగా చేశారు. కేటాయింపులపై ఇప్పటికీ బ్రిజేష్ కుమార్ ట్రిబ్యునల్‌లో విచారణ కొనసాగుతున్నది. ఈ కేసు విషయాన్ని పక్కన పెడితే.. అసలు కేటాయింపుల ప్రకారం తెలంగాణ పాలకులు చర్యలు తీసుకున్నారా అంటే లేదనే సమాధానమే సర్వత్రా విన్పిస్తున్నది. ప్రత్యేక రాష్ట్రం ఆవిర్భావం తరువాత 2014-15 నీటి సంవత్సరంలో మొత్తం టీఎంసీలు 757.073 కాగా ఏపీ పాలకులు 529.330 టీఎంసీలు (69.91 శాతం) వాడుకోగా, తెలంగాణ 227.743 టీఎంసీలు (30.09 శాతం) వినియోగించుకున్నది.

కేటాయించిన దాని కన్నా ఎక్కువగా వినియోగించుకునేందుకు ఏపీ ప్రభుత్వం పెద్ద ఎత్తున సాగునీటి ప్రాజెక్టులను చేపట్టింది. కానీ.. తెలంగాణలో మాత్రం పాలమూరు రంగారెడ్డి సహా కీలక పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేయకుండా నిర్లక్ష్యం వహించారని సాగునీటి నిపుణులు వ్యాఖ్యానిస్తున్నారు. పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టులో బాహుబలి మోటర్లను ఏర్పాటు చేశామని చెప్పుకొంటున్న మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్.. ఆ మోటర్లు ఎత్తిపోసే నీటిని పారించేందుకు కాలువలు, ఫీడర్ చానళ్లను పట్టించుకోలేదని అంటున్నారు. వేల కోట్లు ఖర్చు చేశామని చెప్పుకొంటున్న కేసీఆర్.. ఆయకట్టు వరకు నీరు పంపించకుండా ప్రాజెక్టు నిర్మించి లాభమేంటని రైతులు ప్రశ్నిస్తున్నారు.

రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం కూడా కృష్ణా నది జాలాల వినియోగం విషయంలో చిత్తశుద్ధితో పని చేయడం లేదన్న విమర్శలు బలంగా వినిపిస్తున్నాయి. ఇప్పటికే రెండేళ్ల కాలం గడిచిపోయింది. ఈ రెండేళ్ల వ్యవధిలో సాగునీటి ప్రాజెక్టుల విషయంలో ఎంతో చేయాల్సి ఉండగా, కొత్త ప్రాజెక్టుల సంగతి పక్కన పెడితే.. పెండింగ్ ప్రాజెక్టులను సైతం గాలికి వదిలేశారని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు. భీమా (20 టీఎంసీలు), నెట్టెంపాడు (21.425 టీఎంసీలు), కల్వకుర్తి (40 టీఎంసీలు) ఇంకా పూర్తి కాలేదు. నల్లగొండ జిల్లా రైతులకు జీవనాడిగా మారాల్సిన శ్రీశైలం లెఫ్ట్ బ్యాంక్ కెనాల్ (ఎస్సెఎల్బీసీ) ఇంకా పూర్తి కాలేదు. 2027 నాటికి పూర్తి చేస్తామని ప్రభుత్వం చెబుతోంది. 2.70 లక్షల ఎకరాల ఆయకట్టుకు, 516 గ్రామాలకు తాగునీరు అందించే ఎస్సెఎల్బీసీ విషయాన్ని గత బీఆర్ఎస్ ప్రభుత్వ పెద్దలు పదేళ్ల పాటు పట్టించుకోకపోవడంతో పనులు పూర్తి కాలేదని నల్లగొండ జిల్లా రైతులు ఆరోపిస్తున్నారు. ఇక పోతే శ్రీశైలం బ్యాక్ వాటర్ నుంచి 30 టీఎంసీల వరద నీటిని ఎత్తిపోసే భారీ లిఫ్టు ఇరిగేషన్ ప్రాజెక్టు డిండి. నల్లగొండ, మహబూబ్ నగర్, రంగారెడ్డి జిల్లాల్లోని ఫ్లోరోసిస్, కరువు పీడిత ప్రాంతాలైన ఒక వేయి గ్రామాలకు తాగునీరు, 3.40 లక్షల ఎకరాలకు సాగునీరు అందించడమే దీని లక్ష్యం. 2015లో పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల ప్రాజెక్టుకు అప్పటి సీఎం కేసీఆర్ శంకుస్థాపన చేశారు. జూరాల వద్ద కృష్ణా నది నుంచి 70 టీఎంసీల నీటిని ఎత్తిపోయడం ఈ ప్రాజెక్టు లక్ష్యం. వర్షాకాలంలో 60 రోజుల పాటు వరద ఉండే రోజుల్లో రూ.1.5 టీఎంసీల చొప్పున మొత్తం 90 టీఎంసీలను ఎత్తిపోయాలని లక్ష్యంగా నిర్ణయించారు. ఒక్క డిస్ట్రిబ్యూటరీ కాలువ నిర్మించకుండా, ఒక్క ఎకరాకు నీరు ఇవ్వకుండా 90 శాతం పనులు పూర్తయ్యాయని బీఆర్ఎస్ ప్రభుత్వం గొప్పలు చెప్పుకున్నదని కాంగ్రెస్ నాయకులు విమర్శిస్తున్నారు. దీనికి రూ.27వేల కోట్లు ఖర్చు చేసి 35 శాతం పనులు మాత్రమే పూర్తి చేశారన్నారు. ఈ ప్రాజెక్టులను పూర్తి చేస్తే సుమారు 200కు పైగా టీఎంసీలను వాడుకునే అవకాశం ఉంటుంది.

తెలంగాణలో కృష్ణా జలాలను పూర్తిగా వినియోగించుకునేందుకు పెద్ద ఎత్తున నిధులు సమకూర్చుకుని ముందుకు వెళ్లాల్సి ఉండగా, ఆ దిశగా పని చేస్తున్న సూచనలు ఏమాత్రం కన్పించడం లేదు. ఈ ప్రభుత్వం పని చేసేందుకు మరో రెండేళ్ల గడువు మాత్రమే మిగిలి ఉంది. మాజీ ముఖ్యమంత్రి కృష్ణా జలాల పై చేసిన విమర్శలకు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతి విమర్శలు చేయడం మినహా ఏమీ చేయడం లేదనేది ప్రజలకు తెలిసిపోయింది. ఇకనైనా మాటలకు పరిమితం కాకుండా పాలమూరు రంగారెడ్డితోపాటు.. ఇతర పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేయాల్సిన అవసరం ఉందని సాగునీటి నిపుణులు చెబుతున్నారు. ఈ పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేసుకుంటే సుమారు 300 టీఎంసీల నీళ్లు అందుబాటులోకి వస్తాయని గుర్తు చేస్తున్నారు. అది వదిలేసి, ఒకరిపై ఒకరు నెపం మోపుకోవడం, జలదోపిడీ అంటూ ఏపీపై పడి ఏడవటం వల్ల ఉపయోగం ఏమీ ఉండబోదని స్పష్టం చేస్తున్నారు. నిజానికి తెలంగాణ 299 టీఎంసీల నీటిని కేటాయించినా.. తగిన ప్రాజెక్టులు లేక వాటిని వాడుకునే అవకాశం దక్కలేదని చెబుతున్నారు. గత ఏడాది కాలం మంచిగా కావడంతో వాడుకునే అవసరమూ రాలేదని అంటున్నారు.

# మిత్తీతో సహా తీర్చేద్దాం

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**

సర్పంచ్ ఎన్నికలలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రచారం చేస్తూ.. బతుకమ్మ చీరలు ఇచ్చిన వారు ఆ చీరలు కట్టుకొని వచ్చి ఓట్లు వేయాలని కోరినట్లు మాజీ మంత్రి హరీష్ అన్నారు. బుధవారం నాడు.. నర్సాపూర్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీ నుంచి గెలుపొందిన సర్పంచులను హరీష్ రావు సన్మానించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గుండాయిజం చేసి పైసలు, సారా పంచి పోలీసులను పెట్టి కాంగ్రెస్ పార్టీ సర్పంచులను గెలిపించుకున్నారని ఆరోపించారు. ఈ ఎన్నిల్లో 4 వేలు మంది బీఆర్ఎస్ సర్పంచులు గెలుపొందారని తెలిపారు. బిడ్డా రేవంత్ రెడ్డి.. బీఆర్ఎస్ పార్టీ ఒక ఉద్యమ పార్టీ అని.. ఆ పార్టీ గుండెలో నుంచి 4 వేల మంది సర్పంచులు మొలకెత్తారన్నారు. ఇప్పుడు ఎంపీటీసీ, జెడ్పీటీసి ఎన్నికలు పెట్టాలని డిమాండ్ చేశారు. అయితే ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలు పెట్టాలంటే కాంగ్రెస్ పార్టీ భయపడుతోందని వ్యాఖ్యలు చేశారు. రెండు సంవత్సరాలైతే చాలు కేసీఆర్ ముఖ్యమంత్రి అవుతారని ధీమా వ్యక్తం చేశారు. కేసీఆర్.. చెత్తను తీసేందుకు ట్రాక్టర్ పెట్టారని.. వీధి వీధినా లైట్లు పెట్టారని తెలిపారు. రెండు సంవత్సరాల తర్వాత గులాబీ జెండా ఎగురుతుందన్నారు. ఎవరన్నా తిప్పలు పెడితే రాసి పెట్టుకోండి మన గవర్నమెంట్ వచ్చాక మిత్తితో తీర్చేద్దామంటూ కొత్త సర్పంచులతో మాజీ మంత్రి అన్నారు. రైతుబంధు సగం సగం ఇచ్చారని.. బోనస్ బోనాల మిచ్చిందు యాసంగి ఎగ్గొట్టిండు అంటూ కామెంట్స్ చేశారు. బతుకమ్మ చీరలను కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం సగం మందికి ఇచ్చి సగం మందికి ఎగొట్టారని అన్నారు.

పిల్లల ఫీజు రీయింబర్స్‌మెంట్ ఇవ్వడం లేదని మండిపడ్డారు. కేసీఆర్ ప్రభుత్వం ప్రతి సంవత్సరం పిల్లలకు స్కాలర్షిప్స్ ఇచ్చారని గుర్తుచేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఫుట్‌బాల్ ఆడితే ప్రజలకు ఏం వస్తుందని.. తెలంగాణ ప్రజలు త్వరలో రేవంత్‌ను ఫుట్‌బాల్ ఆడుతారంటూ వ్యాఖ్యలు చేశారు. ఫుట్బాల్ మీదున్న ప్రేమ రైతుల మీద లేదన్నారు. యూరియా కావాలంటే యాప్‌లు పెట్టారని..యాప్ ఎందుకు పంట పండించడానికా అని ప్రశ్నించారు.



కాంగ్రెస్‌కు త్వరలో గుణపాఠం చెప్పే రోజులు దగ్గర్లోనే ఉన్నాయని మాజీ మంత్రి హరీష్ రావు సంచలన కామెంట్స్ చేశారు.

'కాంగ్రెసోళ్లు ఒక్కటన్న మంచి పని చేసింద్రా. కానీ వందల కోట్లు ఖర్చుపెట్టి అందాల పోటీలు పెట్టిండు రేవంత్‌రెడ్డి. ఎవరికి పనికొస్తయ్ ఆ అందాల పోటీలు. వందల కోట్లు ఖర్చు పెట్టి ఫుట్‌బాల్ ఆడుతడు రేవంత్ రెడ్డి. నువ్వు ఫుట్‌బాల్ ఆడితే మాకేం వస్తది. నిన్ను ఫుట్ బాల్ ఆడే రోజులు దగ్గర్లనే ఉన్నయ్ రేవంత్‌రెడ్డీ. నువ్వు ఫుట్‌బాల్ ఆడుడు కాదు, నిన్ను ఫుట్‌బాల్ ఆడుతరు తెలంగాణ ప్రజలు. సింగరేణి పైసలు రూ.10 కోట్లు, సీఎస్ఆర్ పైసలు రూ.100 కోట్లు, గవర్నమెంట్ పైసలు రూ.5 కోట్లతోని స్టేడియంగట్టి ఈయన ఫుట్‌బాల్ ఆడుతడు. ఎవనిగ్గావలె ఈయన ఆట' అని మండిపడ్డారు.

'బీఆర్ఎస్ హయాంలో సింగరేణి పైసలతోని స్కూళ్లు కట్టినం. కాలేజీలు గట్టినం. పిల్లల చదువుల కోసం ఆలోచన చేసినం. ఇయ్యాల రేవంత్‌రెడ్డి ఖర్చు చేసిన ఆ డబ్బులుంటే కోటి రూపాయలకొక స్కూల్ కట్టొచ్చు. రోడ్లు వేయించొచ్చు. నువ్వు ఫుట్‌బాల్ కోసం ఖర్చు పెట్టుడు ఏంది..? నువ్వు ఫుట్ బాల్ ఆడుతందుకు వందల కోట్లు ఖర్చు పెడితే మా పిల్లలకు ఏమొస్తది..? మా ప్రజలకు ఏమొస్తది..? నీకు అందాల పోటీల మీదున్న ప్రేమ, ఫుట్‌బాల్ మీదున్న ప్రేమ మా రైతులకు ఎరువులు సరఫరా చేయడంపైన లేకపాయే' అని విమర్శించారు.

'మొన్నటిదాకా రైతులు వానల తడుసుకుంట యూరియా కోసం లైన్ల నిబడ్డరు. ఇప్పుడేమో యాప్‌లు, మ్యాప్‌లు అంటున్నరు. ఎవనికి గావాలె ఆ యాప్‌లు, మ్యాప్‌లు. కేసీఆర్ హయాంలో ఆటో డ్రైవర్‌కు ఫోన్ చేసి నాలుగు బస్తాల యూరియా తెమ్మంటే తెచ్చి ఇంటిదగ్గర ఏసెటోళ్లు. ఇప్పుడు పొద్దుగాల్నే లేసి సద్దిగట్టుకుని వచ్చి లైన్‌ల నిలబడే గోస ఏంది..? పంట పండిస్తందుకు నీళ్లు, కరెంటు, ఎరువులు గావాలె. కానీ రేవంత్‌రెడ్డి యాప్‌లు, మ్యాప్‌లు అంటున్నడు. బీఆర్ఎస్ టైమ్‌ల చార్జీలు లేకుండా ఊళ్లల్లకే తెచ్చి ఎరువులు ఇచ్చినం. ఇప్పుడెందుకు అయితలేదు' అని ప్రశ్నించారు.

# సర్పంచ్ పబ్బుత్ బాలకిషన్ గౌడ్ ప్రమాణ స్వీకారం

**అన్ని రంగాల్లో గ్రామాభివృద్ధే లక్ష్యంగా – గ్రామ నూతన పాలకవర్గం వెల్లడి**

**విశాల భారతి, అబ్దుల్లాపూర్ మెట్ :**

చిన్న రవీర్యాల గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పరచడమే తన ప్రధాన లక్ష్యమని నూతనంగా ఎన్నికైన కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ బాలకిషన్ గౌడ్ తెలిపారు. ఇటీవల నిర్వహించిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో విజయం సాధించిన ప్రజా ప్రతినిధులు బుధవారం తమ బాధ్యతలను అధికారికంగా స్వీకరించారు. అబ్దుల్లాపూర్ మెట్ మండలంలోని చిన్న రవీర్యాల గ్రామ పంచాయతీలో నూతన సర్పంచ్ గా ప్రమాణ స్వీకార కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బాలకిషన్ గౌడ్ తో పాటు ఉప సర్పంచ్ శిరీష శివ శంకర్ రెడ్డి, వార్డు సభ్యులు ప్రజల సమక్షంలో ప్రమాణ స్వీకారం చేశారు. ప్రత్యేక అధికారుల పాలన ముగిసి నూతన పాలకవర్గం అధికారికంగా బాధ్యతలు చేపట్టడంతో గ్రామ



పంచాయతీ కార్యాలయం సందడిగా మారింది. ఈ సందర్భంగా సర్పంచ్ బాలకృష్ణ గౌడ్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ తరపున పోటీ చేసి ప్రజల ఆశీర్వాదంతో గెలుపొందినందుకు ఆనందంగా ఉందని పేర్కొన్నారు. స్వలాభం కోసం కాకుండా నిరంతరం గ్రామ అభివృద్ధికే అంకితమవుతామని హామీ ఇచ్చారు. గత కొన్ని సంవత్సరాలుగా అభివృద్ధికి నోచుకోని చిన్న రవీర్యాల గ్రామాన్ని అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్లి ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతామని స్పష్టం చేశారు. తమపై విశ్వాసం ఉంచి గొప్ప బాధ్యత అప్పగించిన చిన్న రవీర్యాల గ్రామ ప్రజలకు పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. అలాగే తనపై ఉన్న నమ్మకంతో నాకు సర్పంచ్ అభ్యర్థి గా నియమించిన స్థానిక ఇబ్రహీంపట్నం నియోజకవర్గం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డికి స్థానిక ప్రజా ప్రతినిధులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. క్రమశిక్షణ, రాజ్యాంగబద్ధమైన పాలన స్ఫూర్తితో గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపించేందుకు కృషి చేస్తామని అన్నారు. గ్రామంలో ఉన్నటువంటి సమస్యలపై ఎలాంటి పక్షపాతం లేకుండా పార్టీలకతీతంగా ప్రతి ఒక్కరికి పేదోడువాదోడుగా ఉంటూ వారికి సహాయ సహకారాలు అందజేయడం జరుగుతుందని తెలిపారు గ్రామంలో అసంపూర్తిగా ఉన్నటువంటి దేవాలయాలు, ప్రభుత్వ పాఠశాల మొదలగు వాటిని పరిష్కరించడం జరుగుతుందని అన్నారు ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ శిరీష శివ శంకర్ రెడ్డి, ఆకిటి రామకృష్ణారెడ్డి, అబ్బావతి బాలయ్య, నా రెడ్డి శిరీష సంతోష్ రెడ్డి, రాపోలు మల్లేష్, బండారి సత్యానారాయణ, చెర్కు భాగ్యలక్ష్మి తో పాటు మాజీ ప్రజాప్రతినిధులు గ్రామ పెద్దలు మహిళలు యువజన కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## క్రిస్మస్ వేడుకలకు ముస్తాబైన చర్చీలు



**పాల్వంచ, విశాలభారతి:** క్రిస్మస్ పండుగ సందర్భంగా పాల్వంచ పట్టణంలోని క్రైస్తవ దేవాలయాలు అంగరంగ వైభవంగా ముస్తాబయ్యాయి. భద్రాచలం రోడ్ లోని ఆర్ సి ఎం ఆరోగ్య మాత దేవాలయం, కేటీపీఎస్ ఏ కాలనీలోని సిఎస్ఐ చర్చిలో విద్యుత్ దీపాలఅలంకరణతో కళ్ళు మిరమిట్లు గొలిపాయి. ప్రత్యేక ఆకర్షణగా పశువుల పాకను ఏర్పాటు చేశారు. బుధవారం అర్ధరాత్రి నుంచి గురువారం తెల్లవారుజామున వరకు క్రిస్మస్ ప్రత్యేక ప్రార్థనలు జరగనున్నాయి. ఈ నేపథ్యంలో ఆయా చర్చిల్లో ఏర్పాట్లు పూర్తిచేసి వేడుకలకు నిర్వహించుటకు సిద్ధంగా ఉన్నాయి.

## ఐక్యతకు, మతసామరస్యానికి ప్రతీక క్రిస్మస్ పండుగ

- రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల
- క్రైస్తవ సోదరులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపిన కొత్వాల



**పాల్వంచ, విశాలభారతి:** మత సామరస్యానికి, ఐక్యత కు ప్రతీకగా క్రైస్తవులు జరుపుకునే పండుగ క్రిస్టమస్ అని రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. క్రిస్టమస్ పండుగ సందర్భంగా పాల్వంచ ఆరోగ్య మాతా చర్చ్ విచారణ గురువు ఫాదర్ విజయరావు ఆధ్వర్యంలో క్రిస్మస్ కేక్ పంపిణీ చేశారు. పాతపాల్వంచలోని కొత్వాల స్వగృహానికి ఫాదర్ విజయరావు వెళ్లి కేక్ ను అందచేశారు. ఈ సందర్భంగా కొత్వాల కేక్ కట్ చేసి, ఫాదర్ ను శాలువా తో సన్మానించారు. క్రైస్తవ సోదరులకు కొత్వాల క్రిస్టమస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాంతి, సహనం, కరుణ, ప్రేమతో జీవించిన క్రీస్తు జీవన గమనం అందరికీ ఆదర్శం అన్నారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య మాతా చర్చ్ కమిటీ సభ్యులు గుర్రం వెంకటరత్నం, ప్రకాష్ రావు, మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొండం వెంకన్న గౌడ్, గంధం నరసింహారావు తదితరులు పాల్గొన్నారు

## శ్రద్ధాంజలి ఘటించిన సయ్యద్ ఇక్బాల్ హుస్సేన్



**విశాలభారతి, కరకగూడెం:** మండలంలోనని కరకగూడెం చిట్టి సతీష్ (కిరాణం) భావ గారైన తిమ్మంపేట గ్రామానికి చెందిన ఆకిరెడ్డి లక్ష్మి నర్సయ్య (రిటైర్డ్ టీచర్) మరణించగా వారి పార్థివ దేహం వద్ద నివాళులర్పించి, కుటుంబ సభ్యులను పరామార్శించిన కాంగ్రెస్ పార్టీ కరకగూడెం మండల అధ్యక్షులు సయ్యద్ ఇక్బాల్ హుస్సేన్. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు, కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## వృద్ధులకు వికలాంగులకు దుప్పట్లు చేయూత

- జనతా ఫౌండేషన్ అధ్యక్షురాలు బేర లక్ష్మి ఆధ్వర్యంలో దుప్పట్లు పంపిణీ
- ముఖ్య అతిథులుగా పాల్గొన్న జీఎస్ఎస్ రాష్ట్ర యువజన నాయకులు అరేం ప్రశాంత్



**పాల్వంచ, విశాలభారతి:** బంగారు జాలు గ్రామంలో వృదాలు ,వికలాంగులు తీవ్రమైన చలికాలంలో ఇబ్బందులు పడుతున్న పరిస్థితిని చూసి చలించి వారికి ఆసరాగా నిలిచిన జనతా ఫౌండేషన్ అధ్యక్షురాలు బేర లక్ష్మి జనతా ఫౌండేషన్ ద్వారా తనకున్నంతలో అనేక సేవా కార్యక్రమాలు ప్రభుత్వం పాఠశాల విద్యార్థినిలకు అంతరించి పోతున్న సంస్కృతి సంప్రదాయా కోలాటం నృత్యము,ఉచిత శిక్షణ ,విద్య, వైద్యానికి ఇబ్బందులు పడుతున్న కష్టకాలంలో తనకున్నంతలో స్పందిస్తూ సహాయ సహకారాలు అందిస్తూ సమాజంలో ప్రతి ఒక్కరికి సామాజిక బాధ్యతతో పేదవారిపట్ల మానవత వ్యక్తిత్వంతో సహాయపడాలని లక్ష్యంతో ముందడుగు వేస్తు సమాజ సేవ చేస్తున్నటువంటి జనతా ఫౌండేషన్ అధ్యక్షురాలు బేర లక్ష్మి ధన్యవాదాలు తెలియజేస్తూ ఇలాంటి సేవ కార్యక్రమాలు మరెన్నో చేయాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ ఈ నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్న జనత ఫౌండేషన్ సభ్యులు నజియా, లావణ్య , మల్లేష్ , శెట్టిపల్లి సర్పంచ్ కొర్శ వీరబాబు , సోడే మధుగారు, బంగారు జాలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు సాఫ్ట్ బాల్ క్రీడారంగంపై అవగాహన



**దేవరుప్పుల, విశాలభారతి:** మండలం చిన్నమాడుర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బీసీ హాస్టల్ విద్యార్థులకు సాఫ్ట్ బాల్ క్రీడారంగంపై అవగాహన కార్యక్రమంలో. ముఖ్య అతిథిగా పాల్గొన్న సర్పంచ్ మైదం జోగేశ్వర్ జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి లక్ష్మీనారాయణ చిన్నమాడుర్ బీసీ హాస్టల్ వార్డెన్ పూర్ణచందర్ విద్యార్థులు తదిరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగాసర్పంచ్ మైదం జోగేశ్వర్ మాట్లాడుతూ, విద్యార్థులు క్రీడలలో ప్రతిభ చాటుకోవాలని క్రీడల ద్వారా శరీరక దృఢత్వంతో పాటు ఆత్మవిశ్వాసం పెంపుతుందని పేర్కొన్నారు విద్యార్థులు చదువుతోపాటు క్రీడలకు కూడా సమాన ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు.

## ఏడ్జెర్లపల్లి గ్రామంలో మెడికల్ క్యాంప్



**వాజేడు, విశాలభారతి:** ములుగు జిల్లా వాజేడు మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధి ఎడిజర్ల పల్లి గ్రామంలో డాక్టర్ యోషిత ఆధ్వారంలో మెడికల్ క్యాంపు నిర్వహించడం జరిగింది. శీతాకాలంలో వచ్చే వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని గ్రామ ప్రజలకు గర్భిణీ స్త్రీలకు అవగాహన కల్పించారు. జ్వరంతో బాధపడుతున్న రోగులను పరీక్షించి మందులు అందజేశారు. ఈ కార్యక్రమంలో అనూష స్టాఫ్ నర్స్ మరియు ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

## పలు అభివృద్ధి పనులను సమీక్షించిన తోకల శ్రీనివాస్ రెడ్డి



**రాజేంద్రనగర్, విశాలభారతి:**

రాజేంద్ర నగర్ నియోజక వర్గ పరిధిలోని మైలర్ దేవ్ పల్లి డివిజన్ పరిధిలోని మైలర్ దేవ్ పల్లి గ్రామంలో భూగర్భ డ్రైనేజ్ స్టోమ్ వాటర్ బృందావన్ కాలనీ, టాటా నగర్, ప్రగతి కాలనీ నుంచి వచ్చే డ్రైనేజ్ నీటి సమస్య వల్ల చాలా రోజుల నుంచి సమస్యలతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని స్థానికుల విజ్ఞప్తి మేరకు ప్రధానంగా సీవరేజ్ పైప్ లైన్ వ్యవస్థ స్టోమ్ వాటర్ నుంచి వచ్చే వాటర్ పైప్లైన్ వ్యవస్థ సరిపడ లేనందువల్ల డౌన్ ప్రాంతం లో ఉండడం వల్ల ప్రజలు చాలా ఇబ్బందులకు గురవుతున్నమని తెలియజేయడంతో రాజేంద్ర నగర్ నియోజక వర్గ ఇంచార్జ్ డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి, జీహెచ్ఎంసీ అధికారులు పార్టీ నాయకులు బస్తీ వాసులతో కలిసి కాలనీ లో పర్యటించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సీవ రేజ్ పైప్ లైన్ మరియు డబ్ల్యూ ఎస్ స్ట్రోమ్ వాటర్ లైన్ నుంచి సరిపడి మూల్యంతో నూతన పైప్లైన్ కోసం ప్రాధిపదనలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించడం జరిగింది. అదే విధంగా పైప్ లైన్ వెళ్ళే దారిలో సంబంధిత బస్తీ వాసులతో చర్చించి నూతన పైప్ లైన్ పనులు ప్రారంభం అవుతాయి పనుల ప్రణాళిక పై బస్తీ వాసులతో చర్చించడం జరిగింది. అదే విధంగా ప్రజల ఇబ్బందుకు గమనించి పైప్ లైన్ వేసే దారిలో ప్రైవేట్ ల్యాండ్ వారితో చర్చించి సమస్య పై పూర్తి అవగాహన కల్పిస్తూ వారితో చర్చలు జరపడం జరిగింది సానుకూలంగా స్పందిస్తూ ప్రజల కొరకు బస్తీ అభివృద్ధిలో భాగం పంచుకోవాలని తెలియజేయడం జరిగింది అనంతరం వీలు అయినంత త్వరగా పనులను ప్రారంభమయ్యే విధంగా చూస్తానని కాలనీ వాసులకు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు పాండు యాదవ్, రావుల భాస్కర్, మాజీ అధ్యక్షుడు అడికే జనార్ధన్, కొవ్వకుల బాబు, రాము యాదవ్, పుండర్ యాదవ్ యాదవ్, జై రామ్. దాస్, బిక్షపతి, ఎన్ను శంకర్ రెడ్డి, నరసింహ, మొగులైయ్య, జీహెచ్ఎంసీ అధికారులు నర్సింహ మూర్తి, వర్క్ ఇన్స్పెక్టర్ రాహుల్, లోక్ నాథ్, రఘు నాయక్ బస్తీ వాసులు తదితరులు పాల్గొనడం జరిగింది.

## పాలమూరు ప్రాజెక్టును పాతరేసిందే బీఆర్ఎస్సే



- అధికారంలో ఉన్న పదేళ్లలో ప్రాజెక్టు ఎందుకు పూర్తి చేయలేదు?
- తెలంగాణ జాగృతి జిల్లా అధ్యక్షుడు కప్పాటి పాండురంగారెడ్డి

**రంగారెడ్డి, విశాలభారతి:**

తెలంగాణ ఉద్యమం ఏర్పడిందే నీళ్లు నిధులు నియామకాల కోసమని, అలాంటిది పాలమూరు ప్రాజెక్టును అధికారంలో ఉన్న పదేళ్లపాటు పాతరేసిన విఆర్ఎస్ ప్రభుత్వం ప్రస్తుతం మొసలి కన్నీరు కారుస్తుందని తెలంగాణ జాగృతి జిల్లా అధ్యక్షుడు కప్పాటి పాండురంగారెడ్డి అన్నారు. బుధవారం షాద్నగర్ పట్టణంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బిఅర్ఎస్ తెలంగాణ ఉద్యమ నినాదంలో నీళ్ళు, నిధులు, నియమకాలు అందులో 'నీళ్లు' మొదటి అంశం. కానీ పదేళ్ల బీఆర్ఎస్ పాలన అనంతరం వెనక్కి తిరిగి చూస్తే దక్షిణ తెలంగాణకు గుండెకాయ వంటి 'పాలమూరురంగారెడ్డి' ఎత్తిపోతల పథకం కేవలం ఒక రాజకీయ నినాదంగానే ఉండి పోయిందే తప్ప ఉమ్మడి పాలమూరు రంగారెడ్డి జిల్లా ప్రజలకు పెద్దగా ఒనగూరింది ఏమి లేదన్నారు. బీఆర్ఎస్ హయాంలోనే కూలిపోయిన కాళేశ్వరం ప్రాజెక్టును మూడేళ్లలోనే పూర్తి చేశామని చెప్పుకొనే బిఅర్ఎస్.. పాలమూరు ప్రాజెక్టును మాత్రం పదేళ్లపాటు పాతరేశారని మండి పడ్డారు. ఇప్పుడు నిద్రలేసిన బిఅర్ఎస్ నాయకులు, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం పాలమూరురంగారెడ్డి ఎత్తిపోతల పథకం పై అవలంబిస్తున్న విధానం వల్ల 90 టీఎంసీల నుంచి 45 టీఎంసీలకు తగ్గించేలా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల కుట్రల వల్ల జిల్లాల ప్రజలకు తీవ్ర నష్టం జరుగుతుందన్నారు.బిఆర్ఎస్ బీజేపీతో ఉన్న స్నేహాన్ని కేవలం తన స్వార్థ రాజకీయ ప్రయోజనాల కోసం వాడుకున్నారే తప్ప, పాలమూరు ప్రాజెక్ట్ కు అనుమతుల కోసం ఒత్తిడి చేయలేదని అన్నారు.కేంద్రం పాలమూరు డీపీఆర్ ను వెనక్కి పంపిందంటే దానికి కారణం బిఅర్ఎస్,కాంగ్రెస్ ప్రభుత్వాల బాధ్యతారాహిత్యమని వారు మండిపడ్డారు.ఈ సమావేశంలో షాద్నగర్ నియోజకవర్గ జాగృతి ఇంచార్జ్ సీమల రమేశ్, జాగృతి సీనియర్ నియోజకవర్గ నాయకులు చలసాని విష్ణుమూర్తి, నాగని ప్రకాశ్లు పాల్గొన్నారు

## కుష్టు వ్యాధి సర్వేకు సహకరించాలి

- త్రిపురవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ లక్ష్మిప్రసన్న

**నడిగూడెం, విశాలాభారతి:**

డిసెంబర్ 18 నుండి ప్రారంభమైన లెప్రసీ కేసుల గుర్తింపు సర్వే ఈ నెల 31 తేదీన పూర్తవుతుందని త్రిపురవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ లక్ష్మిప్రసన్న అన్నారు. బధవారం నాడు మండల కేంద్రంలోని కుష్టు వ్యాధి సర్వేను ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కుష్టు వ్యాధి ఎవరికైనా రావచ్చని వయసు, లింగ బేధం తేడాలేదని, మైకో బ్యాక్టీరియం లెప్రే అనే బ్యాక్టీరియా ద్వారా వస్తుందని, ఈ బ్యాక్టీరియా శరీరంలోకి ప్రవేశించిన తర్వాత లక్షణాలు బయటపడడానికి మూడు నుండి ఐదు సంవత్సరాలు పడుతుందని అన్నారు. ఈ వ్యాధి సంభవించిన వారి చర్మం మరియు నరాలను ప్రభావితం చేస్తుందని, తొలి దశలో గుర్తించి చికిత్స తీసుకున్నట్లయితే ఎలాంటి అనర్థాలు జరగవని లేకపోతే అంగవైకల్యం సంభవించే ప్రమాదం ఉందని అన్నారు. స్పర్శ లేని రాగి రంగు కలిగిన చెమట పట్టని మచ్చలను కుష్టు వ్యాధిగా అనుమానించవచ్చు అన్నారు. కుష్టు వ్యాధి మీద ఉన్న అపోహలన్నీ తొలగించుకొని ఇంటింటికి జరిగే సర్వేలో ప్రజలందరూ సహకరించి ఎలాంటి మచ్చలున్న చూపించి ఆరోగ్య సిబ్బందికి సహకరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నడిగూడెం హెల్త్ అసిస్టెంట్ కృష్ణమూర్తి, ఏఎన్ఎంలు సుజాత, రాధ, ఆశాలు సైదమ్మ, సునిత, శ్రీలక్ష్మి, లక్ష్మి పాల్గొన్నారు.



## నూతన సంవత్సరం క్యాలెండర్ ఆవిష్కరించిన కార్పొరేటర్లు



**విశాల భారతి, అబ్దుల్లాపూర్ మెట్ :** హయత్‌నగర్ పరిధిలోని లెక్చరర్స్ కాలనీలో కాలనీ వాసులు ప్రచురించిన నూతన సంవత్సర క్యాలెండర్‌ను హయత్‌నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి, మన్సూరాబాద్ డివిజన్ కార్పొరేటర్ కొప్పుల నర్సింహా రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై ఘనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి మాట్లాడుతూ..లెక్చరర్స్ కాలనీ వాసులు ప్రతి సంవత్సరం సామాజిక బాధ్యతతో ముందుకు వచ్చి ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని ప్రశంసించారు. నూతన సంవత్సరం ప్రతి ఒక్కరికీ శుభాలు, సంతోషాలు, ఆరోగ్యం తీసుకురావాలని ఆకాంక్షించారు. అలాగే ఇలాంటి సమిష్టి కార్యక్రమాలు ప్రజల మధ్య ఐక్యతను పెంపొందిస్తాయని పేర్కొంటూ, నూతన సంవత్సరం ప్రతి కుటుంబానికి శాంతి, సమృద్ధి తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కళ్లెం రవీందర్ రెడ్డి, కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షులు కొప్పుల శ్రీనివాస్ రెడ్డి, సీనియర్ సిటిజన్ అధ్యక్షులు యాదగిరి, ఆలయ కమిటీ కార్యదర్శి కట్ట నర్సి రెడ్డి, ఉపాధ్యక్షులు రంగారెడ్డి, సంక్షేమ సంఘం సభ్యులు వెంకట్ రెడ్డి, రవికుమార్ గౌడ్, క్రిష్ణయ్య, రామస్వామి, సుధాకర్ రావు, మల్లారెడ్డి తదితర కాలనీవాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా క్రిస్మస్ ట్రీ సెలబ్రేషన్స్



**ముషీరాబాద్,విశాలభారతి:** సెమీ క్రిస్మస్ సెలబ్రేషన్ లో భాగంగా విజయపురి కాలనీ లోని వెలంకణి షైన్ చర్చిలో నికాలస్ థామస్ ఆధ్వర్యంలో బుధవారం క్రిస్మస్ ట్రీ సెలబ్రేషన్స్ ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా క్రిస్టియన్ మైనార్టీ చైర్మన్ దీపక్ జాన్, ప్రముఖ సంఘ సేవకులు ర్యాగా రాజేందర్ యాదవ్, సోషల్ వర్కర్స్ జూడ్ కురాన్, అబ్దుల్ మ హాజరయ్యారు. ఈ సందర్భంగా చైర్మన్ దీపక్ జాన్ మాట్లాడుతూ క్రిస్మస్ సెలబ్రేషన్స్ ఘనంగా జరుపుకోవాలని సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో క్రిస్టియన్ మైనార్టీల అభివృద్ధి కోసం పాటు పడతానని తెలిపారు.

## ముగ్గురు వార్డు సభ్యుల ప్రమాణ స్వీకారం



**విశాలభారతి, అబ్దుల్లాపూర్‌మెట్ :** అబ్దుల్లాపూర్మెట్ మండలం బండరవిరాల గ్రామంలో బుధవారం కాంగ్రెస్ పార్టీకి చెందిన ముగ్గురు వార్డు సభ్యులు అధికారికంగా ప్రమాణ స్వీకారం చేశారు. గ్రామ ఎన్నికల అధికారి సమక్షంలో గ్రామ సర్పంచ్ కందికంటి విజయకుమార్ వీరితో ప్రమాణ స్వీకారం చేయించారు.ఈ కార్యక్రమంలో 2వ వార్డు – కోదాసు మణెమ్మ, 7వ వార్డు – కొత్త అరుణ్ కుమార్ గౌడ్, 9వ వార్డు – కందికంటి నర్సింగ్ రావు వార్డు సభ్యులుగా ప్రమాణ స్వీకారం చేశారు.ప్రమాణ స్వీకార అనంతరం గ్రామాభివృద్ధి కోసం కలిసి పనిచేస్తామని, ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని వార్డు సభ్యులు తెలిపారు. గ్రామాన్ని అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్లడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో బండరవిరాల కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి నర్సింగరావు, మాజీ సర్పంచ్ కందాడి శ్రీనివాస్ రెడ్డి, గ్రామ పెద్దలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొని నూతన వార్డు సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు.

## అభివృద్ధి పనులను శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే




**నాచారం, విశాలభారతి:** బాబా నగర్ మరియు హనుమాన్ నగర్ లో 40 లక్షల రూపాయల భూగర్భ డ్రైనేజీ పనులకు అలాగే బాబా నగర్ లోని పలు ప్రాంతాలలో 35 లక్షల రూపాయల వ్యయంతో సిమెంట్ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేయడం జరిగింది.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇప్పటివరకు మల్లాపూర్ డివిజన్లో ఉన్నటువంటి బాబా నగర్ మరియు దుర్గా నగర్ లో నాచారం డివిజన్లోకి వచ్చాయని ఇక్కడ ఎలాంటి సమస్యలు ఉన్న పరిష్కరిస్తానని హామీ ఇవ్వడం జరిగింది.నిధులు మంజూరు చేయించిన ఉప్పల్ బండారి లక్ష్మారెడ్డి కి నాచారం కార్పొరేటర్ శాంతి సైజన్ శేఖర్ మల్లాపూర్ కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి స్థానిక ప్రజలు శాలువాలు మరియు పూలదండలతో సన్మానం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో బి ఆర్ఎస్ సీనియర్ నాయకులు సైజన్ శేఖర్ జలమండలి డీజీమ్ సతీష్ ఏ ఈ సిరాజ్ ఇంజనీరింగ్ డి ఈ రూప ఏ ఈ స్రవంతి మరియు బాబా నగర్ హనుమాన్ నగర్ బస్తివాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## స్వామియే శరణమయ్యప్ప మోగిన శరణు ఘోష

**అంగరంగ వైభవంగా అయ్యప్ప స్వామి పడిపూజ**

**విశాలభారతి, మర్పల్లి:** స్వామియే శరణమయ్యప్ప అంటే అయ్యప్ప స్వాములు శరణు ఘోష మారుమోగింది. బుధవారం మండల కేంద్రానికి చెందిన పోలాస్ సతీష్ స్వామి, పోలా భరత్ ల గృహంలో ఏర్పాటు చేసిన అయ్యప్ప స్వామి పడిపూజ అంగరంగ వైభవంగా జరిగింది. అయ్యప్ప స్వామి చిత్రపటాన్ని ఉంచి పూలు పండ్లతో అయ్యప్ప స్వామివారి నీ శోభమనియంగా అలంకరించారు. 18 మెట్ల ను ఏర్పాటు చేసి జ్యోతి ప్రజ్వలన చేసి స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు. ప్రత్యేకంగా నైవేద్యం తయారు చేసి సమర్పించారు. గ్రామంలోని అయ్యప్ప స్వాములు పడి పూజలో పాల్గొని ప్రత్యేక గీతాలను ఆలపించి భక్తిశ్రద్ధలతో అయ్యప్ప స్వామిని కొలిచారు. కన్నుల పండుగ సాగిన ఈ పూజను ఎంతో ఆసక్తి ప్రజలందరూ తిలకించారు. ఈ పూజలో గ్రామ సర్పంచ్ మదుగు రామేశ్వర్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు తుమ్మల సురేష్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కొంషెడ్పల్లి సర్పంచ్ రఫీ, కృష్ణారెడ్డి, సుభాష్ యాదవ్, దివాకర్, నాగేష్, శేఖర్ యాదవ్, సురేష్, తక్కలి శివ, జగన్, తక్కలి శేఖర్, మారుతి, పులపల్లి శేఖర్, నిఖిల్, సుధీర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళలు యువకులు, తదితరులు పాల్గొన్నారు.



# చేనేతకు రాష్ట్ర బడ్జెట్లో 2 వేల కోట్లు కేటాయించాలి

- చేనేత వర్గాల చైతన్య వేదిక జాతీయ అధ్యక్షులు డాక్టర్ చిక్క దేవదాస్




**ముషీరాబాద్, విశాలభారతి:** చేనేత కార్మికుల స్థితిగతులను దృష్టిలో పెట్టుకొని ఉపాధి సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం వెంటనే చేనేతకు ప్రత్యేక పాలసీని ఏర్పాటు చేసి రెండు వేల కోట్ల బడ్జెట్ను కేటాయించాలని చేనేత వర్గాల చైతన్య వేదిక జాతీయ అధ్యక్షులు డాక్టర్ చిక్క దేవదాస్ డిమాండ్ చేశారు. చేనేతకు ఇచ్చిన ప్రతి హామీని వెంటనే నెరవేర్చాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు బుధవారం రామ్ నగర్ లో చైతన్య వేదిక జాతీయ ముఖ్య నాయకుల సమావేశం జరిగింది.ఈ సమావేశంలో చిక్క దేవదాస్ మాట్లాడుతూ రాష్ట్రంలో చేనేత రంగం తీవ్ర సంక్షోభాన్ని ఎదుర్కొంటుందని చేనేత కార్మికులు ఉపాధి కోల్పోయి కష్టానికి తగిన ఆదాయం లభించక అనేక ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. చేనేత కార్మికులు వలస పోవడానికి ఇదే ప్రధాన కారణమని పేర్కొన్నారు. హ్యాండ్లూమ్, టెక్స్టైల్స్, పద్మశాలి, పవర్ లోమ్ లకు కార్పొరేషన్లను ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం కాలంలో చేనేత సహకార సంఘాలకు ఎన్నికలు నిర్వహించలేదని, రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఎన్నికలు నిర్వహించి టెస్కో కు పాలక వర్గాన్ని ఏర్పాటు చేయాలని కోరారు. అలానే వ్యవసాయ రంగానికి చెందిన పథకాలకు ఎలాంటి నిబంధనలు లేవని వాటి మాదిరిగానే చేనేత పథకాల కూడా నియమ నిబంధనలు లేకుండా నేరుగా చేనేతల ఖాతాలో జమ చేయాలని సీఎంకు విజ్ఞప్తి వేశారు. ఈ కార్యక్రమంలో ఐక్యవేదిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అభిరుద్ధి పనులతో దూసుకుపోతున్న మల్లాపూర్ డివిజన్



**నాచారం, విశాలభారతి:** ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మందముల పరమేశ్వర్ రెడ్డి సహకారం తో మల్లాపూర్ డివిజన్ లో ని బీరప్ప గడ్డ మరియు పీర్ల కొట్టం బ్యాక్ సైడ్ కి నూతన డ్రైనేజ్ లైన్ కు సుమారు 22.00000 లక్ష లు మంజూరు ఐనా సందర్భంగా మల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కప్పర సాయి కిరణ్ గౌడ్ ఆధ్వర్యంలో ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమం లో డివిజన్ జెనరల్ సెక్రటరీ శ్రీకాంత్ రెడ్డి వర్కింగ్ ప్రాసిడెంట్ కొయగూర బాలరాజ్ వైస్ ప్రాసిడెంట్ జానీ భాయ్ జాయింట్ సెక్రెట్రి శ్రీనివాస్ మైనార్టీ అధ్యక్షులు ఫాసుదిన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పీజీ సుదర్శన్ మక్తల బాలరాజ్ నెమలి అనిల్ పార్వతాలు జెమిలా బేగం సురేష్ సరే కిట్టు జానీ భాయ్ రాజేష్ శివ సాయి మహిళ నాయకులరాలు శైలజ సోనీ ఈర్షత్ భాను యాత్ అధ్యక్షులు జయంత్ వినేష్ యాదవ్ సత్యం ఫిరోజ్ అను రవి వెంకటేష్ మహేష్ నాయకులు మరియు కాలనీ వాసులు పాల్గొన్నారు.

# పదవీ విరమణ ప్రయోజనాలు వెంటనే ఇవ్వండి

- తెలంగాణ గౌట్ పెన్షనర్స్ జాయింట్ యాక్షన్ కమిటీ



**ముషీరాబాద్, విశాలభారతి:** ఏప్రిల్ 2024 నుండి రిటైర్డ్ అయిన ఫెన్షనర్స్ అందరికీ పదవి విరమణ ప్రయోజనాలు వెంటనే ఇవ్వాలని తెలంగాణ గౌట్ పెన్షనర్స్ జాయింట్ యాక్షన్ కమిటీ డిమాండ్ చేసింది. ఈ మేరకు బుధవారం జేఏసీ ఆధ్వర్యంలో ఫెన్షనర్స్ కు రావలసిన బెనిఫిట్స్ ఇవ్వాలని కోరుతూ ఇందిరా పార్క్ ధర్నా చౌక్ లో మహాధర్నా చేపట్టారు.రాష్ట్ర వ్యాప్తంగా భారీగా తరలివచ్చిన రిటైర్డ్ ఉద్యోగులను ఉద్దేశించి జేఏసీ చైర్మన్ కే లక్ష్మయ్య మాట్లాడుతూ పెన్షనర్స్ రిటైర్డ్ ప్రయోజనాలు వెంటనే అందాలని డిమాండ్ చేశారు.పెన్షనర్స్ బెనిఫిట్స్ చెల్లించేందుకు ప్రత్యేక బడ్జెట్ కేటాయించాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే పెన్షనర్స్ బెనిఫిట్స్ గత 20 నెలలుగా చెల్లించకపోవడం వల్ల అనేక కార్యక్రమాలు ఆగిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. బెనిఫిట్స్ ఆలోచనతో చాలామంది రిటైర్డ్ ఉద్యోగులు అనారోగ్యంతో ఆసుపత్రుల పాలవుతున్నారని ప్రభుత్వం మానవత్వంతో ఆలోచించి ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. అలానే ఈ హెచ్ ఎస్ ద్వారా నగదు రహిత వైద్యాన్ని అందించాలని, జిపిఎఫ్, జిఎల్ఐ, లీవ్ ఎన్కాష్మెంట్, కమ్యూటేషన్ వెంటనే చెల్లించాలని కోరారు. ఈ ధర్నాలో కృష్ణ ప్రసాద్, సుధాకర్, భరత్ రెడ్డి, సుధాకర్ రావు, రాజేంద్ర బాబు, ఎంవి నర్సింగ్ రావు, దేవేందర్, సాయి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మెప్మా ఆధ్వర్యంలో ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు



**పాల్వంచ, విశాలభారతి:** మంగళవారం పాల్వంచ మున్సిపల్ కార్యాలయంలో అమ్మ దీవెన పట్టణ సమాఖ్య, మెప్మా ఆధ్వర్యంలో ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా గౌరవ మున్సిపల్ కమిషనర్ పాల్గొని కేక్ కట్ చేశారు .అనంతరం కమిషనర్ ప్రసంగిస్తూ శాంతి ప్రేమ దయా కరుణ ప్రతి మనిషి కలిగి ఉండాలని ప్రజల పట్ల సానుభూతి తో పనిచేయాలని పిలుపునిచ్చారు .ఈ కార్యక్రమంలో ఎడిఎంసి చంద్రశేఖర్ బాబు కమ్యూనిటీ ఆర్గనైజర్స్ శాంత కుమార్, నాగమణి, సరిత, శంకర్ మరియు సమాఖ్య సభ్యులు పాల్గొన్నారు.

# బాలాజీని దర్శించుకున్న బీజేపీ రాష్ట్ర ప్రదాన కార్యదర్శి కాసం వెంకటేశ్వర్లు



**మొయినాబాద్, విశాలభారతి:** చిలుకూరు బాలాజీ వెంకటేశ్వరస్వామిని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ కాసం వెంకటేశ్వర్లు, ఓబీసీ మోర్చ్ అధ్యక్షుడు ఆనంద్లు దర్శించుకున్నారు. బుధవారం ఉదయం చిలుకూరుకు వచ్చిన వారిని మండల బీజేవైఎం నాయకుడు కొండా జగన్ మోహన్రెడ్డి స్వాగతం పలికి స్వామివారి దర్శనాన్ని కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చిలుకూరు బాలాజీని దర్శించుకోవడం సంతోషంగా ఉందని.. చిలుకూరు వేదికగా ప్రదాన అర్చకుడు సీఎస్. రంగరాజన్ హిందువుల ఐక్యత కోసం చేస్తున్న అనేక కార్యక్రమాలు బాగున్నాయని తెలిపారు. అనంతరం వారికి చిలుకూరు ఆలయ విశిష్టతను వివరించారు. వారి వెంట భజ్రంగ్దళ్ సభ్యుడు శ్రీధర్ తదితరులు ఉన్నారు.

# అట్రాసిటీ కేసుల్లో బాధితులకు త్వరితగతిన న్యాయం చేయాలి

- జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్
- సమావేశంలో పాల్గొన్న జిల్లా ఎస్పీ రోహిత్ రాజు

**భద్రాద్రి ప్రతినిధి, విశాలభారతి:**



ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల్లో బాధితులకు వీలైనంత త్వరగా న్యాయం అందించడం ప్రభుత్వ ప్రాధాన్యత అని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ స్పష్టం చేశారు. బుధవారం కలెక్టర్ ఛాంబర్లో జిల్లా ఎస్పీ రోహిత్ రాజుతో కలిసి జిల్లా స్థాయి విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో నమోదైన ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల నమోదు, దర్యాప్తు పురోగతి, బాధితులకు చెల్లించాల్సిన పరిహారం వంటి అంశాలను సమగ్రంగా సమీక్షించినట్లు తెలిపారు. పోలీస్ శాఖలో ప్రస్తుతం పెండింగ్లో ఉన్న 34 అండర్ ఇన్వెస్టిగేషన్ అట్రాసిటీ కేసులను వేగవంతంగా పూర్తి చేసి బాధితులకు త్వరితగతిన న్యాయం అందించాలన్నారు. ప్రతి కేసును పారదర్శకంగా, నిబంధనల ప్రకారం విచారించి తగిన చర్యలు తీసుకోవాలని కమిటీ సభ్యులను ఆదేశించారు. అత్యాచారానికి గురైన మహిళలకు భరోసా కల్పించేందుకు భరోసా కేంద్రం ద్వారా అవసరమైన సహాయం, మానసిక ధైర్యం అందేలా చూడాలని సూచించారు. అలాగే పాఠశాల స్థాయిలోనే ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు కుల ధ్రువీకరణ పత్రాలు అందించేందుకు యుడైస్ ( యు డిఎల్ ఎస్ ఇ) సమాచారం ఆధారంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. పాఠశాలల వారీగా విద్యార్థుల సంఖ్య, కుల ధ్రువీకరణ పత్రాల మంజూరు స్థితిగతులపై సమగ్ర నివేదికలు అందించాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. ఎస్సీ,ఎస్టీ యువత ఉపాధి అవకాశాలు పెంపొందించుకునేలా నైపుణ్యాభివృద్ధి శిక్షణ కార్యక్రమాలు చేపడుతున్నామని,వాటిపై క్షేత్రస్థాయిలో కమిటీల ద్వారా యువతకు అవగాహన కల్పించాలని కలెక్టర్ తెలిపారు. ఈ క్రమంలో జనవరి 18, 19 తేదీల్లో కమిటీ సభ్యులను హైదరాబాద్ శిక్షణ కేంద్రాలు, పాల్వంచలోని చరిత ఆర్గానిక్ ఫారం, పట్టుపురుగుల పరిశ్రమ, లోతువాగులోని సమీకృత వ్యవసాయం, మొరంపల్లి బంజర మోడల్ ఫామ్ హౌస్, మిట్టగూడెం చేపల పెంపకం యూనిట్లకు అధ్యయన సందర్శనకు తీసుకువెళ్లాలని అధికారులను ఆదేశించారు.

**జిల్లా ఎస్పీ రోహిత్ రాజు మాట్లాడుతూ**

ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల్లో చట్టపరమైన అన్ని నిబంధనలను కఠినంగా అమలు చేస్తూ దర్యాప్తు వేగవంతంగా పూర్తి చేస్తున్నామని తెలిపారు. బాధితుల భద్రతకు ప్రాధాన్యత ఇస్తూ, కేసుల విచారణలో ఎలాంటి అలసత్వం వహించబోమన్నారు. బాధితులు న్యాయం పొందే వరకు పోలీస్ శాఖ పూర్తి సహకారం అందిస్తుందని, అవసరమైతే ప్రత్యేకంగా మానిటరింగ్ చేస్తామని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు భరోసా ఇచ్చారు. ఈ సమావేశంలో షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ అధికారి శ్రీలత, సూపర్డెంట్ హనుమంతరావు, సీనియర్ సహాయకులు ప్రసాద్, జిల్లా విజిలెన్స్ అండ్ మహా ఎడిటింగ్ కమిటీ సభ్యులు సామ్యా నాయక్, లకావత్ వెంకటేశ్వర్లు, లక్ష్మీబాయి, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బైండోవర్ను ఉల్లంఘించిన రౌడీషీటర్ అరెస్ట్

- జైలుకు తరలించిన బాలానగర్ డీసీపీ
- కఠిన చర్యలు కొనసాగుతాయని డీసీపీ హెచ్చరి
- అభినందించిన సైబరాబాద్ సీపీ

**కూకట్ పల్లి, విశాలభారతి:**



బైండోవర్ షరతులను ఉల్లంఘించిన బాలానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని పేరుమోసిన రౌడీషీటర్ తెల్పిటియా అర్జున్ సింగ్ అలియాస్ జోగి (24)ను స్పెషల్ ఎగ్జిక్యూటివ్ మేజిస్ట్రేట్ కమ్ డీసీపీ బాలానగర్ సురేష్ కుమార్ రిమాండ్కు తరలించాలని ఆదేశించారు. రౌడీషీటర్లపై ఉక్కుపాదం మోపుతున్న బాలానగర్ డీసీపీ చర్యలను సైబరాబాద్ సీపీ అవినాష్ మొహంతి అభినందించారు. బాలానగర్ పోలీసులు వెల్లడించిన వివరాల ప్రకారం... బాలానగర్లోని సిక్కు బస్తీ నివాసి, ఫ్యాబ్రికేషన్ వర్కర్ అయిన అర్జున్ సింగ్పై పలు నేరారోపణలు ఉన్నాయి. అతని నేర చరిత్రను దృష్టిలో ఉంచుకుని, భవిష్యత్తులో నేరాలకు పాల్పడకుండా ఉండేందుకు గాను ఈ ఏడాది జూలై 7, 2025న ఒక సంవత్సరం కాలానికి ఎంసి No. 42/2025 ప్రకారం అతనికి బైండోవర్ విధించారు. అయితే, బైండోవర్ అమలులోకి వచ్చిన రోజునే అర్జున్ సింగ్ మళ్లీ నేర కార్యకలాపాలలో పాల్గొన్నట్లు ఆరోపణలు వచ్చాయి. రాయదుర్గం పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన హత్యా ప్రయత్నం కేసులో ఇతడు ప్రధాన నిందితుడిగా ఉన్నాడు. ఈ చర్య అతని బాండ్ షరతులను తీవ్రంగా ఉల్లంఘించినట్లుగా పరిగణించిన బాలానగర్ పోలీసులు, స్పెషల్ ఎగ్జిక్యూటివ్ మేజిస్ట్రేట్ కమ్ డీసీపీ సురేష్ కుమార్ దృష్టికి ఈ విషయాన్ని తీసుకెళ్లారు. ఉల్లంఘన తీవ్రత దృష్ట్యా, స్పెషల్ ఎగ్జిక్యూటివ్ మేజిస్ట్రేట్ బుధవారం, డిసెంబర్ 24, 2025న సంచలన నిర్ణయం తీసుకున్నారు. అర్జున్ సింగ్ను మిగిలిన బాండ్ఓవర్ కాలం అంటే జూలై 6, 2026 వరకు రిమాండ్కు తరలించాలని ఉత్తర్వులు జారీ చేశారు. ఈ కఠిన చర్యలపై సైబరాబాద్ సీపీ అవినాష్ మొహంతి, డీసీపీ సురేష్ కుమార్ను ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా బాలానగర్ డీసీపీ సురేష్ కుమార్ మాట్లాడుతూ, "రౌడీషీటర్లపై కఠిన చర్యలు కొనసాగుతాయన్నారు. బాండ్ఓవర్ అయిన నేరస్థులు ఎవరైనా షరతులను ఉల్లంఘిస్తే, మిగిలిన కాలానికి తప్పనిసరిగా జైలు శిక్ష అనుభవించాల్సి ఉంటుంది. ప్రజల భద్రతకు విఘాతం కలిగించే వారి పట్ల ఉదారత చూపించబడదు" అని గట్టిగా హెచ్చరించారు.

# ఈపంచాయతీ ఆపరేటర్ల వేతనాల బాకీపై అధికారుల నిర్లక్ష్యం




**వెంటనే చెల్లించాలంటూ డిమాండ్**

**విశాలభారతి, అబ్దుల్లాపూర్మెట్ :**


రంగారెడ్డి జిల్లా పరిధిలో పనిచేస్తున్న ఈపంచాయతీ ఆపరేటర్లకు గత మూడు నెలలుగా వేతనాలు చెల్లించకపోవడం అధికారుల తీవ్ర నిర్లక్ష్యానికి నిదర్శనమని పంచాయతీ ఆపరేటర్ల సంఘం తీవ్రంగా విమర్శించింది. ప్రజలకు ప్రభుత్వ సేవలు అందించడంలో కీలక పాత్ర పోషిస్తున్న ఆపరేటర్లను ఇలా నిర్లక్ష్యం చేయడం అన్యాయమని సంఘం ఆగ్రహం వ్యక్తం చేసింది. సంఘం నాయకులు మాట్లాడుతూ.. రోజువారీ విధులు నిర్వహిస్తూ ఈపంచాయతీ సేవలను సమర్థవంతంగా కొనసాగిస్తున్నప్పటికీ, వేతనాలు మాత్రం సకాలంలో ఇవ్వకపోవడం వారి కుటుంబాలను ఆర్థిక సంక్షోభంలోకి నెట్టేస్తోందన్నారు. మూడు నెలలుగా జీతాలు రాకపోవడంతో జీవనాధారం దెబ్బతింటోందని, అప్పులపాలవుతున్న పరిస్థితి ఏర్పడిందని తెలిపారు. అంతేకాకుండా, వేతనాల విషయంలో కొంతమంది లీడర్లు, మధ్యవర్తులు ఇష్టానుసారంగా వ్యవహరిస్తూ సమస్యను మరింత క్లిష్టతరం చేస్తున్నారని ఆరోపించారు. వేతనాల చెల్లింపులో పారదర్శకత లేకపోవడం వల్ల ఆపరేటర్లలో తీవ్ర అసంతృప్తి నెలకొందని తెలిపారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించకపోతే, రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలకు దిగాల్సి వస్తుందని సంఘం నాయకులు హెచ్చరించారు. ప్రభుత్వానికి వెన్నెముకలుగా ఉన్న ఉద్యోగుల వేతనాలను ఇవ్వడంలో ఈ నిర్లక్ష్యం కొనసాగితే తీవ్ర పరిణామాలు తప్పవని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఈ పంచాయతీ సంఘం నాయకులు ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# సర్పంచ్ వెంకట్ రామ్ రెడ్డిని సన్మానం

- మంద గడ్డ యూత్ భారీ గజమాలతో సత్కారం

**విశాలభారతి, మర్పల్లి:**

మండలంలోని బుచన్పల్లి గ్రామపంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి వెంకటరామిరెడ్డి భారీ మెజారిటీతో గెలుపొంది పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఈ తరుణంలో బుధవారం గ్రామంలోని ఓ వ్యవసాయ క్షేత్రంలో మందగడ్డ యూత్ ఆధ్వర్యంలో సర్పంచ్ వెంకట రామిరెడ్డి, ఉపసర్పంచ్ షకీలద్దీన్ కు ఇరువురికి భారీ గజమాలతో సత్కరించారు. ఈ సందర్భంగా సర్పంచ్ వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ.. నా గెలుపులో కీలక పాత్ర పోషించిన మంద గడ్డ యూత్ కు రుణపడి ఉంటానని నా గెలుపుకు అహర్నిశలు కృషి చేసిన వారిని ఎప్పటికీ మరువనని ఏ సమస్య వచ్చినా ముందుండి పరిష్కరిస్తానన్నారు. గ్రామాన్ని అభివృద్ధి పరచడమే ధ్యేయం అని ఆయన స్పష్టం చేశారు. అందరి సమిష్టి కృషితోనే ఈ గెలుపు సాధ్యమైందని చెప్పుకొచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రభాకర్ రెడ్డి, మహేందర్, గోపాల్ రెడ్డి, రచయ్య, బాబర్, రవి, మాణిక్ రెడ్డి, బాల్ రెడ్డి, నరేందర్, అశోక్ రెడ్డి, బాలకృష్ణ, యువకులు పాల్గొన్నారు.



# గ్రామస్థాయి ఎన్నికల్లో బీసీల ఆధిపత్యం

- 42 శాతం రిజర్వేషన్ ఇవ్వాలి



**సత్తుపల్లి, విశాలభారతి:** సర్పంచ్ ఎన్నికల్లో పోటీ చేసిన అత్యధిక స్థానాల్లో బీసీలు విజయం సాధించడంతోనైనా ప్రభుత్వం కళ్లుతెరవాలని బీసీ జేఏసీ తెలంగాణ రాష్ట్ర కోకన్వీనర్ నూనె హరిబాబు యాదవ్ అన్నారు. గ్రామస్థాయి ఎన్నికల్లో బీసీల ప్రజాదరణ మరోసారి స్పష్టమైందని, అయినా ప్రభుత్వాలు బీసీలకు న్యాయం చేయడంలో విఫలమవుతున్నాయని విమర్శించారు.రానున్న ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల్లో అయినా బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని ఆయన గట్టిగా డిమాండ్ చేశారు. బీసీ రిజర్వేషన్కు అడ్డుపడుతున్న జాతీయ పార్టీల పరిస్థితి ప్రజలకు స్పష్టంగా అర్థమైందని అన్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలతో పాటు పంచాయతీ ఎన్నికల్లో డిపాజిట్లు కోల్పోయి, కేవలం ఐదు శాతం ఓట్లకే పరిమితమైన పార్టీలు ఇంకా గాఢ నిద్రలోనే ఉన్నాయని ఎద్దేవా చేశారు. ప్రజలు ఇచ్చిన తీర్పును అర్థం చేసుకోకుండా, బీసీల ఆకాంక్షలను విస్మరిస్తే తీవ్ర పరిణామాలు తప్పవని హెచ్చరించారు. ప్రజలందరినీ ఎన్నికల మత్తులో ఉంచి ఎంపీటీసీ, జడ్పీటీసీ, మున్సిపల్, కార్పొరేషన్, కౌన్సిల్ ఎన్నికలు నిర్వహించి 42 శాతం రిజర్వేషన్కు మంగళం పాడాలని కుట్రలు జరుగుతున్నాయని నూనె హరిబాబు యాదవ్ ఆరోపించారు. ఇదే పరిస్థితి కొనసాగితే ఆ పార్టీలకు రాజకీయంగా కనుమరుగవడం తప్పదని, బీసీల ఆగ్రహానికి గురికాక తప్పదని స్పష్టం చేశారు. బీసీల న్యాయమైన హక్కుల సాధన కోసం ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని ఆయన తెలిపారు.

# క్రైస్తవులకు క్రిస్మస్ కానుక

- అన్నదాన కార్యక్రమం నిర్వహించిన మండల సేవకుల ఫెలోషిప్ అధ్యక్షులు
- ప్రేమ, సేవ, సౌభ్రాతృత్వమే క్రిస్మస్ సందేశం
- సెమీ క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న సయ్యద్ ఇక్బాల్ హుస్సేన్




**కరకగూడెం, విశాలభారతి:** మండల కేంద్రంలో క్రిస్మస్ సందర్భంగా చర్చిలో మండల సేవకుల ఫెలోషిప్ అధ్యక్షులు ఇర్ప పౌలుగారు ఏర్పాటు చేసిన సెమీ క్రిస్మస్ వేడుకలలో పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు గారి ఆదేశాల మేరకు అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సయ్యద్ ఇక్బాల్ హుస్సేన్ .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముందుగా క్రైస్తవ సోదరులందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం క్రైస్తవ సోదరులకు క్రిస్మస్ పండుగ సందర్భంగా ఆర్థిక సహాయ రూపంలో కానుకగా డబ్బులు అందించడం అభినందనీయమని పేర్కొన్నారు. ఈ సహాయం ద్వారా అన్నదాన కార్యక్రమాలు నిర్వహించడం సంతోషకరమని తెలిపారు. క్రిస్మస్ సందేశం ప్రేమ, శాంతి, సౌభ్రాతృత్వం, సేవ భావాన్ని చాటుతుందని పేర్కొన్నారు. అన్ని మతాలను సమానంగా గౌరవించే పార్టీ కాంగ్రెస్ పార్టీ అని, తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిగారి పాలనలో పేద బడుగు బలహీన వర్గాల ప్రజలకు న్యాయం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో, ఆర్ఐ, కరకగూడెం దైవ సేవకులు బిలపాటి సంపత్ , మండల సేవకుల ఫెలోషిప్ కమిటీ సభ్యులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# విజయానికి సత్కారం

- ప్రజాస్వామ్యంలో ప్రజల తీర్పే శాసనం
- అభినందన సభలో ఎమ్మెల్యే పాయం



**మణుగూరు, విశాలభారతి:** స్థానిక సంస్థల ఎన్నికలలో ప్రజల విశ్వాసాన్ని చూరగొని ఘన విజయం సాధించిన సర్పంచులు, ఉపసర్పంచులు, వార్డు సభ్యులను గౌరవిస్తూ నిర్వహించిన ప్రజాప్రతినిధుల అభినందన సభ మణుగూరు మండలంలోని జిల్లా పరిషత్ హై స్కూల్ లో అత్యంత వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు హాజరై నూతనంగా ఎన్నికైన ప్రజాప్రతినిధులకు హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజలు అప్పగించిన బాధ్యతను సమర్థంగా నిర్వర్తిస్తూ, గ్రామాల అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలు, ప్రజాసమస్యల పరిష్కారంలో అంకితభావంతో పనిచేయాలని సూచించారు. ప్రజాస్వామ్యంలో ప్రజల తీర్పే శాసనం అని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ పాలనలో ప్రతి గ్రామం అభివృద్ధి దిశగా ముందుకు సాగాలనే లక్ష్యంతో ప్రజాప్రతినిధులు సమిష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ప్రజల ఆశయాలకు అనుగుణంగా పాలన అందించడమే తమ ప్రధాన ధ్యేయమని స్పష్టం చేశారు.ఈ అభినందన సభ ప్రజాప్రతినిధులు, ప్రజల మధ్య బలమైన అనుబంధానికి ప్రతీకగా నిలిచింది. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు పిరినాకి నవీన్ , టౌన్ అధ్యక్షులు శివ సైదులు, శివాలయం చైర్మన్ కూచిపూడి బాబు, 14 టైర్ యూనియన్ అధ్యక్షులు ఈశ్వర్ రెడ్డి, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తరుణ్ రెడ్డి, మైనారిటీ అధ్యక్షులు రహీం పాషా, మహిళ అధ్యక్షురాలు కూరపాటి సౌజన్య, యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ ఐతనబోయిన సతీష్ , యూత్ కాంగ్రెస్ నాయకులు సిరియాల చైతన్య నాయుడు , కాటబోయిన నాగేశ్వరావు, మండల ముఖ్యనాయకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని సభను విజయవంతం చేశారు.

# చిట్టబోయిన మధు కుటుంబాన్ని పరామర్శ

- బిఆర్ఎస్ నాయకులు ఏల సుందర్



**దేవరుప్పుల, విశాలభారతి:** మండలకేంద్రానికి చెందిన చిట్టబోయిన మధు లింగాల ఘనపురం మండలం,నెల్లుట్ల గ్రామం వద్ద జనగామసూర్యాపేట ప్రధాన రహదారిపై సోమవారం సాయంత్రం జరిగిన రోడ్డు ప్రమాదంలో మరణించగా, ఈ రోజు మధు ఇంటికి వెళ్లి అతని చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి వారి తల్లిదండ్రులను పరామర్శించి, ఆర్థిక సాయం అందజేసిన దేవరుప్పుల మండల బిఆర్ఎస్ పార్టీ నాయకుడు ఏల సుందర్.వారి వెంట బిఆర్ఎస్ నాయకులు, యువజన నాయకులు, తదితరులున్నారు.

# ప్రజలకు మరింత చేరువైన ఆధార్ సేవలు

- వెంకటాపురంలో నూతన ఆధార్ సేవా కేంద్రం ప్రారంభం
- రిబ్బన్ కట్ చేసి ప్రారంభించిన ఎమ్మెల్యే డా. తెల్లం వెంకట్రావు
- ఆధార్ నిర్వాహకులు చిట్యాల రోజా, చక్రి కీలక పాత్ర

**వెంకటాపురం విశాలభారతి:**

ములుగు జిల్లా వెంకటాపురం మండల కేంద్రంలో ఆధార్ సేవలు ప్రజలకు మరింత చేరువ చేయడం కోసం నూతన ఆధార్ సేవా కేంద్రం బుధవారం ఘనంగా ప్రారంభమైంది. వెంకటాపురం గ్రామపంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఈ కేంద్రాన్ని స్థానిక ఎమ్మెల్యే డా. తెల్లం వెంకట్రావు రిబ్బన్ కట్ చేసి అధికారికంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి మండల ప్రజలు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డా. తెల్లం వెంకట్రావు మాట్లాడుతూ,ప్రభుత్వ సంక్షేమ పథకాలు, వివిధ సేవలు




పొందాలంటే ఆధార్ తప్పనిసరి. ఇకపై వెంకటాపురం ప్రజలు దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా ఇక్కడే ఆధార్ నమోదు, అప్డేట్ సేవలు పొందవచ్చు అని తెలిపారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు ఈడిస్ట్రిక్ట్ మేనేజర్ దేవేందర్ మాట్లాడుతూ ఇప్పటివరకు ఒక్క ఆధార్ కేంద్రంపైనే మండల ప్రజలు ఆధారపడాల్సి వచ్చేదని, దీంతో బయోమెట్రిక్,



అడ్రస్, మొబైల్ నెంబర్ అప్డేట్‌లకు గంటల తరబడి వేచి ఉండాల్సి వచ్చేదని చెప్పారు.ప్రజల సమస్యలను గుర్తించి నూతన ఆధార్ సేవా కేంద్రం మంజూరు చేయడంలో కృషి చేసిన ములుగు జిల్లా కలెక్టర్ కి, ఈఎస్డీ (మీసేవ) కమిషనర్ కి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఆధార్ సేవా కేంద్రంలో యుఐడిఏఐ మార్గదర్శకాలను తప్పనిసరిగా పాటించాలని, రేట్ ఛార్జీల ప్రకారం మాత్రమే రుసుములు వసూలు చేయాలని దేవేందర్ స్పష్టం చేశారు. అధిక రుసుములు వసూలు చేస్తే 1947 టోల్ ఫ్రీ నెంబర్కు ఫిర్యాదు చేయాలని ప్రజలకు సూచించారు. ఈ నూతన ఆధార్ సేవా కేంద్రంలో శాశ్వత ఆధార్ నిర్వహకులు చిట్యాల రోజా, చక్రి ప్రజలకు వేగవంతమైన, పారదర్శక సేవలు అందించనున్నట్లు తెలిపారు. ఆధార్ నమోదు, సవరణ ప్రక్రియలు ఎటువంటి పొరపాట్లు లేకుండా నిర్వహిస్తామని వారు హామీ ఇచ్చారు. వారి సేవా నిబద్ధతతో మండల ప్రజలకు ఆధార్ సంబంధిత సమస్యలు త్వరగా పరిష్కారం కానున్నాయని స్థానికులు అభిప్రాయపడ్డారు. నూతన ఆధార్ సేవా కేంద్రం ప్రారంభంతో వెంకటాపురం మండల ప్రజలకు ఆధార్ సేవలు మరింత సులభంగా, వేగవంతంగా అందనున్నాయని స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.కార్యక్రమంలో పాల్గొన్నవారు. ఈ కార్యక్రమంలో మీసేవ జిల్లా మేనేజర్ విజయ్, వెంకటాపురం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## పోచమ్మ,మైసమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు

**భక్తులకు అన్నదాన కార్యక్రమం**



**సికింద్రాబాద్, విశాలభారతి:** బౌద్ధ నగర్ డివిజన్ పార్శిగుట్ట అంబర్ నగర్లో పోచమ్మ, మైసమ్మ ఆలయంలో బుధవారం ఆలయ కమిటీ సభ్యులు యాదగిరి, వెంకటస్వామి నాయకత్వంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా బిజెపి కాంటెస్ట్డ్ ఎమ్మెల్యే మేకల సారంగపాణి, మేకల కీర్తి హర్ష కిరణ్, నర్సింగరావు, మహిళలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా యాదగిరి, వెంకటస్వామి అతిథులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మేకల సారంగపాణి మాట్లాడుతూ.... ఈ ప్రాంతంలో పోచమ్మ మైసమ్మ ఆలయం ఎంతో చరిత్ర కలదని, మహిమలు గల తల్లులని బస్తీ ప్రజల చల్లగా చూడాలని కోరుకుంటున్నాను. బస్తి, ఆలయ అభివృద్ధి కోసం అందరం కలిసి ముందుకెళ్దామని మేకల సారంగపాణి అన్నారు.

## స్వస్తిక్ కాన్సెప్ట్ స్కూల్ లో ఘనంగా క్రిస్మస్ వేడుకలు



**మహబూబాబాద్ విశాలభారతి:** స్థానిక మహబూబాబాద్ జిల్లా పట్టణ శివారులో నర్సంపేట బైపాస్ రోడ్ లో గల నూతనంగా ఏర్పాటైన స్వస్తిక్ కాన్సెప్ట్ స్కూల్ లో క్రిస్మస్ డే వేడుకలను ఆనందోత్సాహాలతో ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రాంగణం అంతా క్రిస్మస్ నక్షత్రాలు, బెలూన్లు, క్రిస్మస్ ట్రీతో సుందరంగా అలంకరించబడింది. ఈ సందర్భంగా విద్యార్థులు క్రిస్మస్ కేరల్స్ పాడుతూ, నృత్య ప్రదర్శనలు, నాటికల ద్వారా ప్రేమ, శాంతి, సౌభ్రాతృత్వ సందేశాన్ని ప్రజలకు చాటిచెప్పారు. చిన్నారులు సాంటా క్లాజ్ వేషధారణలో అందరినీ ఆకట్టుకున్నారు. పాఠశాల చైర్మన్ కె చంద్రమౌళి మాట్లాడుతూ ఏసుక్రీస్తు జీవితం సమస్త మానవాళికి ఆదర్శప్రాయమని, క్రిస్మస్ పండుగ త్యాగం, సేవా భావం, మానవత్వానికి ప్రతీక అని పేర్కొన్నారు. విద్యార్థులు ఈ విలువలను తమ జీవితంలో పాటించాలని సూచించారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ దాసరి మధు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం డిసెంబర్ 25న యావత్ ప్రపంచం ఈ క్రిస్మస్ పండుగను ఎంతో ఆనందోత్సాహాలతో ఆత్మీయ అనురాగాలతో సోదర భావంతో ప్రజలందరూ సమానం అనే శాంతి కాముక స్వభావంతో సఖ్యతతో మెలుగుతారని ఈ పండగ మానవాళికి ఒక గొప్ప సందేశాన్ని ఇస్తుందని తద్వారా ప్రజలందరూ శాంతితో బతుకుతారని తెలియజేశారు. ఏసుక్రీస్తు జీవిత సారం మనకందించేటువంటి అనుభవం అందరం సంతోషంగా కలిసిమెలిసి ప్రేమానురాగాలతో జీవితాన్ని అనుభవించాలని తెలుపుతుందని ఈ సందర్భంగా చిన్ననాటి నుండే పిల్లలందరూ కూడా సఖ్యతతో మెలగాలని ఎలాంటి భేద భావం , జాతీయ మత కుల వివక్ష లేకుండా ఆనందంగా జీవించాలని యొక్క సందేశం మనకు అందుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని వేడుకలను మరింత ప్రత్యేకంగా తీర్చిదిద్దారు.

## నీలాద్రి గుడి అభివృద్ధికి కొత్త ఊపిరి




- నీలాద్రి గుడి అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టిన ఎమ్మెల్యే బృందం
- పూజా కార్యక్రమాలు, అటవీ జీవాలకు ఆహార పంపిణీ
- ప్రభుత్వ పాఠశాలలో విద్యా సదుపాయాల పరిశీలన

**సత్తుపల్లి, విశాలభారతి:**

సత్తుపల్లి నియోజకవర్గం పెనుబల్లి మండలం నీలాద్రి గుడిలో కోనేటి పునఃనిర్మాణం, అభివృద్ధి పనులకు బుధవారం శంకుస్థాపన జరిగింది. పొంగులేటి ప్రసాద్ రెడ్డి దంపతుల సహకారంతో చేపట్టనున్న ఈ పనులకు సత్తుపల్లి శాసనసభ్యులు డాక్టర్ మట్టా రాగమయి, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా నీలాద్రి గుడిలో స్వామివారి పూజా కార్యక్రమాల్లో ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి, డాక్టర్ మట్టా దయానంద్ పాల్గొన్నారు. అనంతరం నీలాద్రి అటవీ ప్రాంతంలో మూగజీవాలకు ఆహారం అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి మాట్లాడుతూ నీలాద్రి గుడి అభివృద్ధి పనులు పూర్తయితే భక్తులకు మరింత సౌకర్యాలు కలుగుతాయని అన్నారు. దేవాలయాల పరిరక్షణతో పాటు సంప్రదాయాలు, సంస్కృతి పరిరక్షణకు ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తోందని పేర్కొన్నారు. ప్రజా ప్రతినిధులు, దాతల సహకారంతో నియోజకవర్గంలో అభివృద్ధి పనులను వేగవంతం చేస్తామని తెలిపారు. అటవీ ప్రాంతంలో జీవించే మూగజీవాల సంరక్షణ కూడా మన బాధ్యతేనని, పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని పిలుపునిచ్చారు. తదుపరి శ్రీనివాసపురం గ్రామంలో ప్రభుత్వ పాఠశాలను ఎమ్మెల్యే దంపతులు పరిశీలించారు. విద్యార్థులకు నాణ్యమైన విద్య అందేలా మౌలిక వసతులు మెరుగుపరచేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు.


## క్రిస్మస్ ఆనందోత్సాహాల మధ్య జరుపుకోవాలి

**మేడ్చల్ – మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ మను చౌదరి**



**మేడ్చల్ ,విశాలభారతి:** యేసుక్రీస్తు జన్మదినోత్సవమైన క్రిస్మస్ పర్వదినాన్ని ప్రతి ఒక్కరు ఆనందోత్సాహాల మధ్య జరుపుకోవాలని మేడ్చల్ – మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ మను చౌదరి అన్నారు.గురువారం క్రిస్మస్ పండుగను పురస్కరించుకొని క్రిస్టియన్ సోదర,సోదరీమణులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు.జీసస్ జన్మదినాన్ని క్రైస్తవులు జరుపుకొనే క్రిస్మస్ పండుగను ప్రపంచ వ్యాప్తంగా ఉన్న క్రైస్తవులు ఎంతో పవిత్రంగా భావిస్తారని కలెక్టరు అన్నారు.జీసస్ కరుణామయుడుగా,దయామయుడుగా అందరి ఆరాధనలు అందుకుంటున్నారని అన్నారు.సాటి మనుషుల పట్ల ప్రేమ,నిస్సహాయుల పట్ల కరుణ,ఆకాశమంతటి సహనం,అవధులు లేని త్యాగం,శాంతియుత సహజీవనం ,శత్రువుల పట్ల సైతం క్షమా గుణం కలిగి ఉండటమే యేసుక్రీస్తు అందరికి ప్రబోధించారని దీనిని అనుసరించాలని కలెక్టర్ ఆకాంక్షించారు.కలెక్టరు మల్కాజిగిరి జిల్లా ప్రజలందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు.

## దశదినకర్మ పాల్గొన్న మధుయాష్కి గౌడ్



**ఎల్బీనగర్ విశాలభారతి :** జ్యోతి క్లబ్ లో జరిగిన కాంగ్రెస్ పార్టీ ఓబిసి సెల్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు అత్తెల్లి సుజిత్ గౌడ్ తండ్రి శ్రీరామ్ గౌడ్ దశదినకర్మ కార్యక్రమానికి టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్, మాజీ ఎంపీ మధుయాష్కి గౌడ్ హాజరయ్యారు.ఈ కార్యక్రమంలో బీసీ కార్పొరేషన్ చైర్మన్ నూతి శ్రీకాంత్ గౌడ్ , డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షులు చెన్నగోని రవీందర్ గౌడ్ , డిసిసి కార్యదర్శి తిరుమల శ్రీనివాస్,, ప్రవీణ్ రెడ్డి , రామ్మోహన్ గౌడ్ తదితరులు ఉన్నారు.

## ధరల పట్టికను తప్పనిసరిగా ప్రదర్శించాలి

- రంగారెడ్డి జిల్లా వ్యవసాయ అధికారి ఉషా
- మండలంలో ఎరువుల దుకాణాలను తనిఖీ చేసిన వ్యవసాయ అధికారి




**మొయినాబాద్ , విశాలభారతి:** ఎరువుల దుకాణాల్లో తప్పనిసరిగా స్టాక్, ధరల పట్టికను ప్రదర్శించి నిత్యం నవీకరించాలని రంగారెడ్డి జిల్లా వ్యవసాయ అధికారి ఉషా దుకాణదారులను అదేశించారు. బుధవారం ఆమె మొయినాబాద్ మండల కేంద్రంలోని ఎరువుల దుకాణాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా డీలర్ల వద్ద నిర్వహిస్తున్న బుక్ బ్యాలెన్స్, గ్రౌండ్ బ్యాలెన్స్, స్టాక్ రిజిస్టర్లను తనిఖీ చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ఎరువులను ఎంఆర్పీ ధరలకే విక్రయించాలని, నిబంధనలకు విరుద్ధంగా విక్రయిస్తే కఠిన చర్యలు, శిక్షలు తప్పవని హెచ్చరించారు. ప్రతి ఎరువు విక్రయానికి రైతులకు బిల్లు తప్పనిసరిగా ఇవ్వాలని సూచించారు. త్వరలోనే కొత్త ఎరువుల యాప్ ప్రారంభం కానుందని, ప్రస్తుతం దానికి సంబంధించిన ట్రయల్స్ కొనసాగుతున్నాయని తెలిపారు. ఎరువులు పొందేందుకు ఈ యాప్ రైతులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని చెప్పారు. వ్యవసాయ శాఖ చేపడుతున్న ఈ కొత్త విధానాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని.. డీలర్లు కూడా సహకరించాలని సూచించారు. అనంతరం వ్యవసాయ శాఖ కార్యాలయంలో రికార్డులను పరిశీలించారు. ఆమె వెంట మండల వ్యవసాయ అధికారి అనురాధ, సిబ్బంది ఉన్నారు.

## మద్యం మత్తు బతుకులు చిత్తు

- ఆదాయమే హద్దు అమ్మకాలలో తెలియదు పొద్దు
- సిండికేట్ జేబులు ఫుల్లు తాగుబోతు ఇళ్లల్లో కన్నీటి జల్లు

**భద్రాచలం , విశాలభారతి:**



భద్రాచలం పట్టణంలో విచ్చలవిడిగా మద్యం సిండికేట్ వ్యాపారం కొనసాగుతా ఉంది గల్లి గల్లినా బెల్ట్ షాపులు దర్శనమిస్తున్నాయి తాగినోళ్లకు తాగినంత అన్న విధంగా భద్రాచలం మద్యం సిండికేట్ వ్యాపారం కొనసాగుతా ఉంది ఈ దారుణ మారన కాండాన్ని పట్టించుకునే వారే లేకపోవటం చాలా బాధాకరం భద్రాచలంలో మద్యం మత్తులో అనేక హత్యలు గ్యాంగ్ వారు జరుగుతున్న నేపథ్యంలో మద్యం సంపూర్ణంగా నిషేధించాల్సినటువంటి ప్రభుత్వం మద్యానికి అనుమతులు ఇచ్చి తాగి కొట్లాడుకొని చచ్చిపోండి అనే విధంగా తయారవ్వటం ప్రజల్లో ఆందోళన కలిగిస్తుంది మద్యమే ప్రభుత్వానికి ప్రధాన ఆదాయ వనరుగా మారటం దీనిపైనే ప్రభుత్వం దృష్టి సారించింది ఇదే అదునగా భావించిన స్థానిక భద్రాచలం సిండికేట్ వ్యాపారస్తులు ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘించి చట్టాలను అతిక్రమించి వారి ఇష్టానుసారంగా ప్రతి కాలనీలో కొట్ల వద్ద బెల్టు షాపులను ఏర్పాటు చేసి కాలనీ యువకులను చెడగొట్టే ప్రయత్నం చేస్తుంది తాగిన మత్తులో వివిధ కాలనీలలో అలజడలు జరగటం పరిపాటిగా మారింది మద్యంపై వస్తున్న ఆదాయాన్ని అధికారులు చూస్తున్నారు కానీ అది తాగి యువకుల్లో జరుగుతున్న నష్టాన్ని గమనించకపోవడం సోషనీయం భద్రాచలంలో ఘర్షణలకు అసాంఘిక కార్యకలాపాలకు ప్రధాన కారణం మద్యం అనేది అధికారులకు తెలుసు అయినా సరే చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని జనం బాహ్యటంగానే చర్చించుకుంటున్నారు స్థానిక అధికారులు ప్రజాప్రతినిధులు కచ్చితంగా మద్యం మహమ్మారిని కట్టడి చేయకపోతే భద్రాచలం ప్రాంతం ప్రజలు అభద్రతాభావంతో బతకాల్సిన అవసరం వస్తుంది ప్రతి చోట యువకులు తాగిన మత్తులో అల్లర్లు సృష్టించటం గ్యాంగ్ వార్లు కట్టడం వంటి పరిస్థితులు తారాస్థాయికి చేరాయి అనడంలో అతిశయోక్తి కాదు ఇప్పటికైనా అధికారులు మద్యాన్ని సమూలంగా భద్రాచలం పట్టణంలో కట్టడి చేస్తేనే భద్రాచలం అల్లర్ల బారిన నుండి కాపాడుకునే పరిస్థితి ఉంటుంది ఇప్పటికే బార్ షాపులు హైవే రోడ్ల పైన ఏర్పాటు చేయటం వలన ప్రయాణికులకు ఆటంకంగా మారాయి తాగిన మత్తులో బండ్లకు అడ్డుగా రావడం గొడవలకు దిగటం వంటి సంఘటనలు చోటు చేసుకుంటున్నాయి గుడిలో వద్ద బడుల వద్ద అనే తేడా లేకుండా మద్యం అమ్మకాలు కొనసాగుతాయి వీటిని దృష్టిలో పెట్టుకొని ఉన్నతాధికారులు తక్షణమే మద్యం బెల్ట్ షాపుల దారులపై పీడియాట్ నమోదు చేయాలనీ వాటిని ప్రోత్సహిస్తున్న సంబంధిత అధికారులు అలాగే సిండికేట్ వ్యాపారస్తుల విచ్చలవిడి వ్యాపారాన్ని అరికట్టి సంపూర్ణ మద్యపాన నిషేధాన్ని అమలు పరచాలని పట్టణ ప్రజలు ఉన్నతాధికారులను అభ్యర్థిస్తున్నారు.

## సమన్వయంతో ముందుకు సాగాలి

**స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ను కలిసిన తుమ్మలపల్లి కాంగ్రెస్ నాయకులు**



**విశాలభారతి, మర్పల్లి:** గెలుపు ఓటములు సహజమని గెలిచామని సంబర పడద్దని పోదామని కుంగిపోవద్దని స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ అన్నారు. బుధవారం ఇటీవల తుమ్మలపల్లి గ్రామపంచాయతీ ఎన్నికల్లో పోటీ చేసిన అభ్యర్థులు, గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు అందరూ కలిసి హైదరాబాదులోని మినిస్టర్ క్వార్టర్స్ లో తెలంగాణ రాష్ట్ర శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. గ్రామపంచాయతీ ఎన్నికల్లో జరిగిన విషయాలను స్పీకర్ దృష్టికి తీసుకెళ్లారు. అదేవిధంగా గ్రామ అభివృద్ధి గురించి చర్చించారు. ఈ సందర్భంగా స్పీకర్ ప్రసాద్ కుమార్ మాట్లాడుతూ.. గ్రామంలో అభివృద్ధి కొరకు నేరుగా నన్ను సంప్రదించవచ్చని మీకు అండగా ఉంటానని ఎప్పుడు ఏ సమస్య వచ్చినా వెంటనే పరిష్కరించే విధంగా కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో మన్నే పాండు, పసుల సురేష్, ప్రసాద్ గౌడ్, రమేష్, పాపయ్య, తుమ్మలపల్లి గ్రామ యువకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ మాజీ వైస్ ఎంపీపీ చిత్రపటానికి ఘన నివాళి

- సంతాప సభకు హాజరైన మాజీ ఎంఎల్ఏ బొల్లం మల్లయ్య యాదవ్

**కోదాడ, విశాలభారతి:** బీఆర్ఎస్ పార్టీ నాయకులు, మాజీ వైస్ ఎంపీపీ కస్తూరి నర్సయ్య ఇటీవల అనారోగ్యంతో మరణించిన ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో సంతాప సభను బుదవారం చిలుకూరు మండల కేంద్రంలోని నిర్వహించారు, ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కోదాడ మాజీ శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్ పాల్గొని కుటుంబ సభ్యులను పరామర్శించారు. వారిని ఓదార్చి ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, కస్తూరి నర్సయ్య మృతి చాలా బాధాకరమని, పార్టీ ముఖ్య నాయకుడిని కోల్పోయిందని, రాజకీయాలకు వన్నె తెచ్చే వ్యక్తిగా, తెలంగాణ మలిదశ ఉద్యమంలో తన పాత్ర మరువలేమని, ఆ కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కొల్లు పుల్లమ్మ నాగయ్య, ఉప సర్పంచ్ బెల్లంకొండ నాగయ్యలతో పాటు గ్రామంలోని అన్ని పార్టీల కార్యదర్శులు అధ్యక్షులు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



## చాణిక్య స్కూల్లో ఘనంగా క్రిస్మస్ వేడుకలు




**కోదాడ, విశాలభారతి:** కోదాడ పట్టణంలోని శ్రీ చాణిక్య స్కూల్లో బుధవారం క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రాంగణం పండుగ వాతావరణంతో కళకళలాడింది. విద్యార్థులు, ఉపాధ్యాయులు ఉత్సాహంగా పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు. విద్యార్థులు సాంటాక్లాజ్ వేషధారణలో ఆకట్టుకోగా, క్రిస్మస్ కేక్ కట్ చేసి పరస్పరం శుభాకాంక్షలు తెలిపారు. క్రిస్మస్ పండుగ ప్రాముఖ్యతను తెలియజేస్తూ విద్యార్థులు ప్రసంగాలు చేశారు. అలాగే యేసు క్రీస్తు జన్మకు సంబంధించిన ఘట్టాలను నాటికలు, పాటలు, నృత్యాల ద్వారా చక్కగా ప్రదర్శించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ బాలకృష్ణారెడ్డి మాట్లాడుతూ ప్రేమ, శాంతి, మానవత్వ సందేశాన్ని అందించే క్రిస్మస్ పండుగను విద్యార్థులు ఆచరణలో పెట్టుకోవాలని సూచించారు. సమాజంలో సోదర భావం, పరస్పర గౌరవం పెంపొందించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ శ్రీనివాస్ రెడ్డి, ప్రిన్సిపాల్బా లకృష్ణారెడ్డి, త్రివేణి, ఉష, హేమ, సాహితీ తదితర సిబ్బంది పాల్గొన్నారు'.

## మర్పల్లి నీ ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దడమే లక్ష్యం

**సర్పంచ్ ఎం రామేశ్వర్**



**విశాలభారతి, మర్పల్లి :** గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దడమే లక్ష్యమని ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలన్నింటినీ నెరవేరుస్తానని సర్పంచ్ ఎం రామేశ్వర్ అన్నారు. మండల కేంద్రంలోని తొమ్మిదో వార్డులో గత రెండు రోజుల క్రితం నూతన బోర్ వేయగా బుధవారం నూతన మోటర్ బిగించి స్థానిక నాయకులతో కలిసి బోరు మోటర్ ను స్టార్ట్ చేసి నీటిని బయటికి వదిలారు. ఎన్నో ఏళ్లుగా ఎదురు చూస్తున్న కాలనీ వాసుల కల నెరవేరిందని సంబరం పడ్డారు. ఈ సందర్భంగా సర్పంచ్ ఎం రామేశ్వర్ మాట్లాడుతూ ..ఎన్నికల్లో ఇచ్చిన హామీలను తూచా తప్పకుండా ప్రతి ఒక్క హామీని నెరవేరుస్తానని అన్నారు. తాగునీరు, మురికి కాలువల శుభ్రత, వీధిలైట్ల ఏర్పాటు తదితర వంటి పనులకు మొదటి ప్రాధాన్యత ఇస్తూ గ్రామాన్ని అభివృద్ధి పరచడమే ధ్యేయం అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ప్రజలందరికీ సంక్షేమ పథకాలను అందుతాయి అన్నారు. స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ప్రత్యేక చొరవతో మండలానికి అధిక నిధులు కేటాయించి అభివృద్ధికి సహకరిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ ప్రభు, మాజీ ఎంపీటీసీ శేఖర్ యాదవ్, కాంగ్రెస్ నాయకులు దివాకర్, సర్వేష్, మధుసూదన్ రెడ్డి, పంతులు బావి శీను, తక్కలి శివ, మైపాల్, శేఖర్, కాలనీ ప్రజలు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఇన్సిడెంట్ ఫ్రీ న్యూ ఇయర్‌గా జరుపుకోవాలని సీపీ సుధీర్ బాబు ఐపీఎస్

- డ్రగ్స్ వినియోగం మీద ఉక్కు పాదం
- మైనర్లకు మద్యం అమ్మితే కఠిన చర్యలు

**రాచకొండ, విశాలభారతి:**



నూతన సంవత్సర వేడుకల సందర్భంగా రాచకొండ పరిధిలో ఎటువంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా తీసుకోవాల్సిన భద్రతా చర్యల గురించి ఈ రోజు రాచకొండ కమిషనర్ సుధీర్ బాబు ఐపీఎస్ రాచకొండ పరిధిలోని పబ్ లు, బార్లు, రెస్టారెంట్స్, ఫామ్ హౌస్ లు, వైన్ షాపులు, ఈవెంట్ ఆర్గనైజేషన్ నిర్వాహకులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాచకొండ పరిధిలోని డీసీపీలు, అడిషనల్ డీసీపీలు, అన్ని పోలీస్ స్టేషన్ల ఇన్స్పెక్టర్లు కూడా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ మాట్లాడుతూ.. ఇన్సిడెంట్ ఫ్రీ న్యూ ఇయర్ గా జరుపుకోవాలని కోరుకుంటున్నాను. ఆరోజు ఒక్క యాక్సిడెంట్ కూడా జరగకూడదు.. ఏ ప్రాణం పోగుడదు, భూమి పై రక్తం చిందకూడదనీ కోరుకుంటున్న. నూతన సంవత్సర వేడుకల సందర్భంగా ఎటువంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా ప్రజలందరూ బాధ్యతాయుతంగా సహకరించాలని కోరారు. ఈ వేడుకలలో ప్రజలు, యువత ఎంతో ఉత్సాహంగా పాల్గొంటారని, కాబట్టి శాంతి భద్రతల సమస్య రాకుండా అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. ట్రాఫిక్, ఎస్ఓటి, షి టీమ్స్, పెట్రోలింగ్ వంటి పోలీసు బృందాలు వేడుకల సందర్భంగా ఎటువంటి అవాంచనీయ సంఘటనలు, నేరాలు జరగకుండా విధుల్లో ఉంటారని పేర్కొన్నారు .ఔట్ డోర్ కార్యక్రమాలు జరిగే చోట డీజే బాక్సులకు అనుమతి లేదని, ఎటువంటి బాణసంచా కాల్చడానికి వీల్లేదని, పరిమితికి మించి ఈవెంట్ లోకి ప్రేక్షకులను అనుమతించకూడదని పేర్కొన్నారు. మహిళలపై ఎటువంటి వేధింపులు జరగకుండా నిరోధించడానికి తమ షి టీమ్ బృందాలు విధుల్లో ఉంటారని పేర్కొన్నారు. న్యూ ఇయర్ వేడుకల్లో డ్రగ్స్ వినియోగాన్ని అరికట్టడానికి తమ బృందాలు తనిఖీలు చేస్తారని, నిషేధిత డ్రగ్స్ సరఫరా చేసే ముఠాల మీద ఉక్కుపాదం మోపుతున్నామని ఈ సంధర్భంగా కమిషనర్ పేర్కొన్నారు. పబ్ లు, బార్లు, వైన్ షాపులు నిర్దేశిత సమయం లోపు మూసి వేయాలని, మైనర్ యువతకు మద్యం అమ్మే దుకాణాలపై కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. వాహనాల పార్కింగ్ కు సరైన ఏర్పాట్లు చేయాలని, షాపులు, పబ్ లు, రెస్టారెంట్ ల పరిసరాల్లో సీసీటీవీలు ఖచ్చితంగా ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. నగర శివార్లలో ఉండే ఫామ్ హౌస్ లలో ఏర్పాటు చేసే కార్యక్రమాలు కూడా నిబంధనలకు లోబడి ఉండాలని, ఎటువంటి డ్రగ్స్ వినియోగం జరగకూడదని, మహిళలతో అసభ్యకర డాన్స్ ప్రోగ్రామ్స్ నిర్వహించకూడదని పేర్కొన్నారు. రోడ్ల మీద ట్రాఫిక్ ఇబ్బందులు రాకుండా ట్రాఫిక్ సిబ్బంది జాగ్రత్తలు తీసుకోవాలని, డ్రంకెన్ డ్రైవింగ్ పరీక్షలు కట్టుదిట్టంగా అమలు చేయాలని సూచించారు. మైనర్లకు వాహనాలు ఇచ్చే వాహన యజమానుల మీద కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అర్ధరాత్రి యువకులు నిర్లక్ష్యంగా అధిక వేగంతో వాహనాలు నడపకుండా మరియు ఎటువంటి బైక్ రేసులు చేయకుండా ఉండేందుకు నిర్దేశిత సమయం పాటు తాత్కాలికంగా ఫ్లై ఓవర్ లను మూసివేయడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మహేశ్వరం డీసీపీ నారాయణ రెడ్డి ఐపీఎస్, ఎల్ బి నగర్ డీసీపీ అనురాధ ఐపిఎస్, మల్కాజిగిరి డీసీపీ సీహెచ్ శ్రీధర్ ఐపీఎస్, యాదాద్రి డీసీపీ ఆకాంక్ష్ యాదవ్ ఐపిఎస్, ఎస్ఓటి డీసీపీ రమణ రెడ్డి, డీసీపీ అడ్మిన్ ఇందిర, ఎస్బి డీసీపీ జి నరసింహారెడ్డి, విమెన్ సేఫ్టీ డీసీపీ ఉషా రాణి, ట్రాఫిక్ డీసీపీ శ్రీనివాస్, రోడ్ సేఫ్టీ డీసీపీ మనోహర్, డీసీపీ హెడ్ క్వార్టర్ శ్యామ్ సుందర్, మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు.

## డెస్క్ జర్నలిస్టుల పట్ల వివక్ష తగదు

- అందరికీ ఒకే రకమైన అక్రిడిటేషన్ కార్డులు ఇవ్వాలి
- డబ్ల్యూజేఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రావికంటి శ్రీనివాస్
- ఒక్క వేదిక పైకి వచ్చిన డెస్క్ జర్నలిస్టులు



**హైదరాబాద్, విశాలభారతి:** అక్రిడిటేషన్ కార్డుల జారీ విషయంలో డెస్క్ జర్నలిస్టుల పట్ల ప్రభుత్వం వివక్ష చూపడం సరైనది కాదని వర్కింగ్ జర్నలిస్ట్స్ ఆఫ్ ఇండియా (డబ్ల్యూ జే ఐ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రావికంటి శ్రీనివాస్ అన్నారు. డెస్క్ జర్నలిస్టులకు అక్రిడిటేషన్ కార్డులు కాకుండా మీడియా కార్డులు ఇవ్వాలని నిర్ణయించడం తగదన్నారు. ప్రభుత్వ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ డెస్క్ జర్నలిస్టులు బుధవారం హైదరాబాద్ త్యాగరాయ గానసభలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ప్రభుత్వం నూతన అక్రిడిటేషన్ల జారీ కోసం వెలువరించిన జీవో అస్పష్టంగా, జర్నలిస్టుల ప్రయోజనాలకు భంగకరంగా ఉందన్నారు . ముఖ్యంగా ఫీల్డ్ జర్నలిస్టులు, డెస్క్ పాత్రికేయుల మధ్య విభజన రేఖ గీసేందుకు ఈ జీవో ద్వారా ప్రభుత్వం ప్రయత్నించిందని విమర్శించారు. పత్రిక యాజమాన్యాలు డెస్క్ జర్నలిస్టుల నియామక సమయంలో డెస్క్/ రిపోర్టింగ్ పేరిట నియామక పత్రాలు జారీ చేస్తూ వస్తున్న విషయాన్ని ఆయన గుర్తు చేశారు. ఇటు డెస్క్, అటు జర్నలిస్టులకు ఒకే అక్రిడిటేషన్ విధానం అమల్లో ఉన్నప్పుడే సంక్షేమ పథకాల లబ్ధిలో డెస్క్ జర్నలిస్టులకు అన్యాయం జరిగిందని, ప్రస్తుత జీవో ద్వారా ఇక వారి ఉనికే ప్రశ్నార్థకం అవుతుందన్నారు. కనుక డెస్క్ జర్నలిస్టులు సంఘటితం కావాల్సిన అవసరం ఉందని రావికంటి శ్రీనివాస్ పేర్కొన్నారు. తమ హక్కుల సాధన కోసం డెస్క్ జర్నలిస్టులు చేసే పోరాటానికి వర్కింగ్ ఆఫ్ ఇండియా (డబ్ల్యూజేఐ) సంపూర్ణ మద్దతు ఇస్తుందని ఆయన ప్రకటించారు. డబ్ల్యూజేఐ రాష్ట్ర అధ్యక్షుడు రాణా ప్రతాప్ రజ్జూభయ్యా కూడా ఈ సమావేశంలో పాల్గొని డెస్క్ జర్నలిస్టులకు మద్దతు ప్రకటించారు.

## 27న ఛలో కలెక్టరేట్



**చిట్యాల, విశాలభారతి:** రాష్ట్రంలో జర్నలిస్టులకు అక్రిడిటేషన్లు జారీ చేసేందుకు ప్రభుత్వం విడుదల చేసిన జీ.ఓ 252 గందరగోళంగా ఉందని, దానిని తక్షణమే సవరించాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 27వ తేదీన ఛలో కలెక్టరేట్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు టీయూడబ్ల్యూజే ( హెచ్ 143) జిల్లా అధ్యక్షుడు గుండగోని జయశంకర్ గౌడ్,జిల్లా కార్యదర్శి మూడా వేణు పేర్కొన్నారు.వారు మీడియాతో మాట్లాడుతూ ప్రభుత్వం మీడియా అక్రిడిటేషన్ కార్డు,మీడియా కార్డు అంటూ రెండు రకాల కార్డులు ప్రవేశపెట్టి గందరగోళం సృష్టించారని,ఏ కార్డు వల్ల ఏ ప్రయోజనం కలుగుతుందో స్పష్టత లేదన్నారు. కొత్త నిబంధనలతో 10 వేలకుపైగా అక్రిడిటేషన్ కార్డులు కోల్పోయే పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. మండల,నియోజకవర్గ స్థాయిలో కార్డుల సంఖ్యను భారీగా తగ్గించడం వల్ల పార్ట్ టైం రిపోర్టర్లకు తీవ్ర అన్యాయం జరుగుతోందన్నారు.కేబుల్ ఛానళ్లకు అక్రిడిటేషన్లు ఇవ్వకుండా తీసుకువచ్చిన నిబంధనల వెనుక ఉద్దేశ్యంపై అనుమానం వ్యక్తం చేశారు. ఈ జీవోను పునఃసమీక్షించి అర్హులైన జర్నలిస్టులందరికీ అక్రిడిటేషన్లు అందేలా సవరించాలని డిమాండ్ చేశారు. ఈ నెల 27వ తేదీన నల్లగొండ కలెక్టర్ కార్యాలయం ఎదుట జరిగే ధర్నాలో జర్నలిస్టులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు. ప్రభుత్వం స్పందించకపోతే దీర్ఘకాలిక ఉద్యమాలకు సిద్ధమని వారు హెచ్చరించారు.

## పత్రికా ప్రచురుణార్థం

- డ్రైనేజీ వ్యవస్థను ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యేకు వినతి



**తిరుమలగిరి, విశాలభారతి:** తిరుమలగిరి స్థానిక పోలీస్ స్టేషన్ ఎదురుగా 10వ వార్డు లక్ష్మీ నగర్ లో పెన్షనర్స్ భవన్ నిర్మించుకున్నామని ,డ్రైనేజీ వ్యవస్థ నిర్మించాలని బుధవారం ఎమ్మెల్యే మందుల సామేలుకు రిటైర్డ్ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. ఆ కాలనీలో డ్రైనేజీ వ్యవస్థ లేక వర్షాకాలంలో వర్షపు నీరు డ్రైనేజీ నీరు ఇండ్ల చుట్టూ చేరి దెబ్బతింటున్నాయని, ప్లాట్లల్లో మురికి నీరు నిలిచి దుర్గంధం ఏర్పడి దోమలకు నిలయంగా మారిందని తెలిపారు. అందువల్ల అక్కడ ప్రజలకు తీవ్ర అనారోగ్య బారిన పడుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల శాఖ అధ్యక్షులు సంకేపల్లి విఠల్ రెడ్డి, కార్యదర్శి బన్వరి నర్సయ్య, జిల్లా కార్యదర్శి సారంగుల నర్సయ్య, కున్సోతు రాములు, పందిరి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత నట్టల మందు పంపిణీని సద్వినియోగం చేసుకోవాలి

**సర్పంచ్ దున్న శ్రీనివాస్**

**నడిగూడెం, విశాలభారతి:** ప్రభుత్వ అందిస్తున్న ఉచిత నట్టల మందు పంపిణీని సద్వినియోగం చేసుకోవాలని నడిగూడెం సర్పంచ్ దున్నా శ్రీనివాస్ కోరారు. బుధవారం నడిగూడెం మండల కేంద్రంలోని పశు వైద్యశాలలో గొర్రె లకు,మేకలకు నట్టల మందు కార్యక్రమంను ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ మూగ జీవాలకు నట్టల మందు తాగించటం వలన అంతర పరాన్న జీవులు నశించి వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుందని, ఆరోగ్యంగా ఉంటాయని, శారీరక దృఢత్వం కలిగి జీర్ణకోశ వ్యాధుల నుండి కాపాడుకోవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో పశువైద్యాధికారి డాక్టర్ అఖిల, వార్డు సభ్యులు దున్న శ్రీకాంత్, దున్న లింగయ్య, గుండు మహేందర్ ప్రసాద్, కాసాని మాధవి గోపినాథ్, కరివిరాల మాజీ సర్పంచ్ పాతకోట్ల నాగేశ్వరరావు, నాయకులు శ్రీకాంత్, అనిల్, పశు వైద్య సిబ్బంది నరసింహారావు, నాగేశ్వరరావు, బిఏలు మహేష్, గోవర్ధన్ రమణ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ కంచుకోటలను బద్దలు కొట్టడం అభినందనీయం




- బిఆర్ఎస్ శ్రేణులందరికీ అండగా నేనుంటా
- రానున్నది మన ప్రభుత్వమే
- పార్టీ సమీక్ష సమావేశంలో జిల్లా అధ్యక్షుడు రేగ కాంతారావు

**అశ్వాపురం, విశాలభారతి:**

కార్యకర్తల సమిష్టి కృషితోనే ఇటీవల జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికలలో కాంగ్రెస్ కంటూ కంచుకోటలను బద్దలు కొట్టడం అభినందనీయమని, అధికార పార్టీ నాయకులు ఎన్ని ఇబ్బందులకు గురిచేసిన బిఆర్ఎస్ కార్యకర్తలు కఠోర దీక్షతో కష్టపడి పనిచేసి సర్పంచ్ లను గెలిపించారని పార్టీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు, పినపాక నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని దోసపాటి రంగారావు, భారతి, వర్తక సంఘం కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన ఆ పార్టీ సమీక్ష సమావేశం, నూతన సర్పంచుల అభినందన సభలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. గ్రామపంచాయతీ ఎన్నికల్లో ప్రజలు మనకు ఇచ్చిన అవకాశాన్ని గౌరవప్రదంగా నిలబెట్టుకొని గ్రామాలలో అభివృద్ధిని చేయాలన్నారు. బిఆర్ఎస్ పార్టీ పట్ల మండల ప్రజల్లో అభిమానం సురగొని ఉందని, అది ఎన్నికల్లో మన అభ్యర్థుల గెలిచిన తీరు చెప్పకనే చెబుతుందన్నారు. అధికార పార్టీ నాయకులు తమ కార్యకర్తల జోలికొస్తే ఊరికినేది లేదని ఆయన స్పష్టం చేశారు. కార్యకర్తలకు అండగా ఎల్లవేళలా నేనుంటానని ఎవరు అధైర్య పడాల్సిన అవసరం లేదని భరోసానిచ్చారు. ఎన్నికల్లో ఎన్నో బెదిరింపులు, ఆటుపోట్లను ఎదుర్కొని అభ్యర్థులను గెలిపించిన నాయకులు, కార్యకర్తలకు పేరు పేరునా ధన్యవాదాలు తెలిపారు. రానున్న స్థానిక ఎన్నికలలో బిఆర్ఎస్ శ్రేణుల సత్తా సాటి జడ్పిటిసి, ఎంపీటీసీలను గెలుచుకునేందుకు మరింత పట్టుదలతో పని చేయాలని పిలుపునిచ్చారు. ఈ కాంగ్రెస్ ప్రభుత్వం రెండేళ్ల కాలం ముగిసిందని, మరో మూడేళ్ల తర్వాత రానున్నది మన ప్రభుత్వమేనని జోష్యం చెప్పారు. కార్యకర్తలు అందరికీ ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని ఎవ్వరికీ ఏ సమస్య వచ్చినా తన దృష్టికి తీసుకురావాలని తెలిపారు. రాష్ట్ర నాయకున్నీ అని చెప్పుకునే వారి కంచుకోటలు బద్దలు కొట్టిన బిఆర్ ఎస్ : కందుల కృష్ణార్జునరావు మండలంలో కొన్ని పంచాయితీలు నా కంచుకోటలు అని చెప్పుకునే రాష్ట్ర నాయకుడగా చలామణి అవుతున్న వారి కోటలను బిఆర్ఎస్ పార్టీ బద్దలు కొట్టిందని ఆ పార్టీ సీనియర్ నాయకులు కందుల కృష్ణార్జున్ రావు అన్నారు. పంచాయితీ ఎన్నికల్లో కార్యకర్తలు ఎక్కడ వెనకడుగు వేయకుండా అభ్యర్థులు గెలుపు కోసం ఆ పంచాయతీలలో కఠోర దీక్షతో పనిచేయడాన్ని ఆయన అభినందించారు. జిల్లా నాయకత్వం తమకు అందుబాటులో ఉంటూ మరిన్ని సలహాలు, సూచనలు చేస్తే రానున్న జడ్పిటిసి, ఎంపిటిసి ఎన్నికలలో మరిన్ని స్థానాలను తెచ్చుకొని మండలంలో బిఆర్ఎస్ ని తిరుగులేని శక్తిగా అవతరించేలా చేస్తామన్నారు. మండలంలో జరిగిన పంచాయతీ ఎన్నికల్లో కొన్ని చోట్ల స్వల్ప తేడాతో ఓడిపోయిన పార్టీ పటిష్టంగానే ఉందని అక్కడ సర్దుబాటు చేసే అవకాశం ఉందన్నారు. కార్యకర్తలు ఎవరికి భయపడాల్సిన అవసరం లేదని పార్టీ ఎప్పుడు వారికి అండగా ఉంటుందని ఆయన తెలిపారు. అనంతరం పంచాయతీ ఎన్నికల్లో నూతనంగా గెలిచిన సర్పంచులు ఉప సర్పంచ్లు వార్డు సభ్యులను మాజీ ఎమ్మెల్యే రేగా శాలువాలు కప్పి పూలమాలతో ఘనంగా సత్కరించారు. ఈ సమావేశంలో టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కోడి అమరేందర్ యాదవ్, ప్రధాన కార్యదర్శి మర్రి మల్లారెడ్డి, కంచుకట్ల వీరభద్రం, సూది రెడ్డి గోపాలకృష్ణారెడ్డి, వెన్న అశోక్ కుమార్, భూక్య చందూలాల్, కూరపాటి చలపతి రావు, గద్దల రామకృష్ణ సర్పంచులు పాల్గొన్నారు

## ట్రెక్కింగ్ ద్వారా యువతలో ఆరోగ్యం



**క్రమశిక్షణతో పాటు ప్రకృతి పట్ల బాధ్యత పెరుగుతుంది జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్**

**పాల్వంచ, విశాలభారతి:**

ట్రెక్కింగ్ చేయడం ద్వారా యువతలో శారీరక ఆరోగ్యం, క్రమశిక్షణతో పాటు ప్రకృతి పట్ల బాధ్యతాభావం పెరుగుతుందని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు. జిల్లాలో "ఏరు ఫెస్టివల్" కార్యక్రమంలో భాగంగా బుధవారం పాల్వంచ మున్సిపాలిటీ పరిధిలోని శ్రీనివాస నగర్‌లో ఉన్న శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దేవస్థానం గుట్టపై ట్రెక్కింగ్ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్‌తో పాటు ట్రైనీ కలెక్టర్ సౌరబ్ స్వయంగా పాల్గొని గుట్టపై కొంత దూరం వరకు ట్రెక్కింగ్ చేశారు. ట్రెక్కింగ్ సమయంలో పరిసర ప్రాంతాల్లోని అటవీ సంపద, సహజ ప్రకృతి అందాలను పరిశీలిస్తూ యువతతో కలిసి ఉత్సాహంగా కార్యక్రమంలో భాగస్వాములయ్యారు. అనంతరం గుట్టపై ఉన్న హిల్ వ్యూ పాయింట్‌ను సందర్శించి అక్కడి నుంచి పాల్వంచ పట్టణాన్ని వీక్షించారు. ఈ సందర్భంగా ఆ ప్రాంతంలోని సహజ దృశ్యాలు, పర్యావరణ పరిరక్షణ ప్రాధాన్యతపై అధికారులు యువతతో చర్చించారు. అనంతరం జిల్లా కలెక్టర్ శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దర్శనం చేసుకుని స్వామివారి తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. ఆలయ పరిసరాల పరిశుభ్రత, భక్తులకు అందుతున్న సౌకర్యాలపై ఆలయ బాధ్యులతో వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, పాల్వంచ ప్రాంతంలో ఇలాంటి ప్రకృతి సౌందర్యంతో కూడిన పర్యాటక ప్రాంతాలు ప్రజలకు సులభంగా అందుబాటులో ఉండటం గర్వకారణమని తెలిపారు. కుటుంబ సభ్యులు, స్నేహితులతో కలిసి ప్రకృతికి దగ్గరగా ఉల్లాసంగా గడపడానికి ఇది అత్యంత అనుకూలమైన ప్రదేశమని అన్నారు. యువత, విద్యార్థులు ఇలాంటి ట్రెక్కింగ్ కార్యక్రమాల్లో పాల్గొనడం ద్వారా శారీరక దృఢత్వం పెరగడమే కాకుండా ప్రకృతి సంరక్షణపై అవగాహన పెరుగుతుందని తెలిపారు. జిల్లాలో ప్రకృతి ఆధారిత పర్యాటకాన్ని ప్రోత్సహించేందుకు "ఏరు ఫెస్టివల్" ద్వారా ఇటువంటి కార్యక్రమాలు నిర్వహించడం వల్ల పర్యాటక అభివృద్ధికి మరింత ఊతం లభిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన క్రీడా శాఖ అధికారి యం. పరంధామ రెడ్డి, తహసీల్దార్లు దుర్గాప్రసాద్, భగవాన్ రెడ్డి, ఆలయ బాధ్యులు కొత్త వెంకటేశ్వర్లు, లక్ష్మణ్, టిఎన్ జి ఓ ప్రతినిధి చైతన్య భార్గవ్, అథ్లెటిక్స్ అసోసియేషన్ సెక్రటరీ మహిధర్, కోచ్‌లు నాగేంద్ర, కళ్యాణ్ (ఆర్చరీ), నబీ (రైఫిల్ షూటింగ్), రమేశ్ (టైక్వాండో), వివిధ క్రీడాకారులు, ట్రైబల్ వెల్ఫేర్ డిగ్రీ కళాశాల పాల్వంచ ప్రిన్సిపల్ అనురాధ, PD శ్వేత, విద్యార్థులు, ఎన్ సీసీ, ఎన్ ఎస్ ఎస్ వాలంటీర్లు, ఆలయ సిబ్బంది, స్థానిక ప్రజలు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## అంబరాన్నంటిన నవభారత్ 46వ క్రీడా వార్షిక సంబరం




**పాల్వంచ, విశాలభారతి:** పాల్వంచ పట్టణ పరిధిలోని నవభారత్ పబ్లిక్ పాఠశాల 46వ వార్షిక క్రీడా దినోత్సవ సంబరాలు 24 122025.. బుధవారం వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ శ్రీ జితేష్. వి. పాటిల్. గౌరవ అతిథిగా కాంతారావు పిడి గ్రేడ్ 2నేషనల్ వాలీబాల్ రిఫరీ,పాఠశాల కరెస్పాండెనట టీ . సంతోష్ హాజరయ్యారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ శ్రీ ప్రసాద్ స్వాగతోపన్యాసం చేశారు నవ భరత్ పాఠశాల విద్యార్థులు ఈ విద్య సంవత్సరం వివిధ క్రీడలలో జాతీయ స్థాయిలో పాల్గొని ప్రతిభను కనబరిచారు అని అన్నారు.అనంతరం అతిధులు పాఠశాల విద్యార్థులు నిర్వహించిన మార్చ్ ఫాస్ట్ కవాతుని తిలకించి గౌరవ వందనం స్వీకరించారు . ఈ విద్యా సంవత్సరం క్రీడాజ్యోతిని వెలిగించే గౌరవాన్ని బండారి శ్రీ నాగ చైతన్య దక్కించుకున్నాడు.అనంతరం విద్యార్థులకు అథ్లెటిక్స్ ట్రాక్ పై 17క్రీడా అంశాల్లో పోటీలను క్రీడా శిక్షకులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రీ ప్రైమరీ చిన్నారులు ప్రదర్శించినదేశ భక్తి.క్రీడా నృత్యము, విద్యార్థులు ప్రదర్శించిన వివిధ ఆకృతులు గల పిరమిడ్లు, వ్యాయామం వల్ల శరీరధారుఢ్యం పెంపొందించుకోవచ్చునని తెలిపే నృత్యం, ప్రపంచ శాంతిని ప్రబోధించే నృత్యము ప్రదర్శకులను ఆలోచింపచేసాయి. పాఠశాల వ్యాయామశిక్షకులు శ్రీమతి ఎన్. లక్ష్మిగారు వార్షిక నివేదికను సమర్పించారు. అనంతరం విజేతలకు ముఖ్య అతిధులు చేతుల మీదుగా బహుమతుల ప్రధానోత్సవం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నవ భరత్ పాఠశాల లోగో ఐన శ్రద్ధ్వనే లభత్ జ్ఞానం అనేదే అత్యంత స్ఫూర్తి దాయకం అని జ్ఞానం తోనే జీవితం లో రాణించగలం అని, విద్యార్థి దశ లో క్రీడలు శారీరికంగా, మానసికంగా ఆరోగ్యంనీ పెంపొందిస్తాయి అన్నారు. ఉపాధ్యాయ వృత్తి అన్ని వృత్తిల కన్న ఆదర్శనీయం అని కొనియాడారు. ఈ సందర్భంగా వివిధ క్రీడలలో గెలిచిన విజేత లకు బహుమతి ప్రదానం జరిగింది. తదనంతరం పాఠశాల జెండాను అవనతం చేసి కార్యక్రమాన్ని ముగించారు. మరియు పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయుల బృందం వారిని కరతాళ ధ్వనులతో అతిధులను సాగనంపారు.

## మెగా ఉచిత వైద్య శిబిరం



**హైదరాబాద్, విశాలభారతి:** వృద్ధుల సహాయం సంరక్షణ కోసం రూపొందించిన అత్యున్నతమైన కార్యక్రమ "గోల్డెన్ కేర్". అందులో భాగంగా రాచకొండ పోలీస్ కమిషనర్ సుధీర్ బాబు ఐపిఎస్ ఆలోచన దృక్పథంతో (రాచకొండ పోలీస్ కమిషనరేట్, రాచకొండ సెక్యూరిటీ కౌన్సిల్సంయుక్తంగా లక్ష్మీ గార్డెన్స్ కన్వెన్షన్ హాల్‌లో 3వ మెగా ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాచకొండ పోలీస్ కమిషనర్ సుధీర్ బాబు హాజరయ్యారు. ఈ శిబిరం ద్వారా మొత్తం 244 మంది వృద్ధులకు సమగ్ర వైద్య సేవలు అందించారు. జిమ్ కేర్ పాలోమీ, సోలి ఐ కేర్, సౌజన్య డెంటల్, మా ఈ.ఎన్ టి వారి సహకారంతో జనరల్ మెడిసిన్, కార్డియాలజీ, ఆర్థోపెడిక్స్, డెంటిస్ట్రీ మరియు ఆప్తాల్మాలజీ విభాగాలలో నిపుణులైన వైద్యులు సంప్రదింపులు జరిపారు. అలాగే ఈసిజి, రక్తపోటు (బీపీ) రాండమ్ బ్లడ్ షుగర్ వంటి కీలక రోగ నిర్ధారణ పరీక్షలను ఉచితంగా నిర్వహించారు. వృద్ధుల సంక్షేమం పట్ల తమ అంకితభావాన్ని ఈ సందర్భంగా అధికారులు పునరుద్ఘాటించారు. ఈ గొప్ప చొరవ కింద ఒకే చోట అన్ని రకాల వైద్య సదుపాయాలను కల్పించినందుకు లబ్ధిదారులు రాచకొండ కమిషనరేట్‌కు తమ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. మల్కాజిగిరి డీసీపీ సి.హెచ్. శ్రీధర్, ఉమెన్ సేఫ్టీ డీసీపీ ఉషా రాణి, మల్కాజిగిరి అడిషనల్ డీసీపీ వెంకట రమణ, కుషాయిగూడ ఏసీపీ వై. వెంకట్ రెడ్డి, ఉమెన్ సేఫ్టీ ఏసీపీ వెంకటేశ్వర్లు, ఆర్కెఎస్సి జాయింట్ సెక్రటరీ శ్రీమతి రాధికానాథ్, ఆర్కెఎస్సి చీఫ్ కోఆర్డినేటర్ ఎం. సావిత్రి, కె. సూర్యనారాయణ, కుషాయిగూడ, నెరేడ్‌మెట్ , చర్లపల్లి, జవహర్నగర్, కీసర సిఐలు, షిటీమ్ సిఐలు ఎం ముని, అంజయ్యలు పాల్గొని విజయవంతంగా నిర్వహించారు.

## సిమెంట్ క్లస్టర్ కార్మికులకు కనీస వేతనం అమలు చేయాలి

**సిఐటియు జిల్లా అధ్యక్షులు కోటగిరి**





కోదాడ, విశాలభారతి: సిమెంట్ క్లస్టర్ కార్మికుల సమస్యలు పరిష్కరించి రాష్ట్ర ప్రభుత్వం వారికి కనీస వేతనం 26 వేల రూపాయలు అమలు చేయాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు కోటగిరి వెంకటనారాయణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. స్థానిక కోదాడ పట్టణం లో సిమెంట్ పరిశ్రమలలో పనిచేస్తున్న కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోదాడ లేబర్ అధికారి ఎన్ శేషారత్నం గారికి మెమోరాండం ఇవ్వటం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 79 షెడ్యూల్ పరిశ్రమలో కొన్ని సంవత్సరాలుగా పనిచేస్తున్న వేలాదిమంది కార్మికులకు కనీస వేతనం అమలు చేయకుండా వెట్టిచాకిరి చేయిస్తుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం 49 కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్ లనుఅమలు చేయాలని పార్లమెంట్లో తీర్మానం చేసి కార్మికులను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తుందని వారన్నారు. గత రాష్ట్ర ప్రభుత్వం అధికారంలో ఉండంగా సుప్రీంకోర్టు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని తీర్మానం చేసిన నేటికీ ఏ ఒక్క ప్రభుత్వం కూడా అమలు చేయలేకపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో షెడ్యూలు పరిశ్రమంలో పనిచేస్తున్న కార్మికుల సమస్యలు పరిష్కారం కోసం సిఐటియు నిరంతరం ఉద్యమాలు చేస్తుందన్నారు. ఈ యొక్క కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు, శీలం శ్రీను, సిమెంటు క్లస్టర్ వర్కర్స్ యూనియన్ జిల్లా కన్వీనర్ వట్టెపు సైదులు, సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి ఎలక సోమయ్య గౌడ్, సిఐటియు కోదాడ పట్టణ కార్యదర్శి, ఎం ముత్యాలు, ఎల్ బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

## మూడవ రోజు కొనసాగుతున్న రిలే నిరాహార దీక్షలు

**కోదాడ, విశాలభారతి:** మునగాల మండల కేంద్రంలో స్థానిక అంబేద్కర్ బాబు జగ్జీవన్ రావుల, మహనీయుల విగ్రహాలవద్ద, ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు, పద్మశ్రీ మందకృష్ణ మాదిగ గారి పిలుపుమేరకు మునగాల మండల కేంద్రంలోని, ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి ఆధ్వర్యంలో మూడవ రోజు రిలే నిరాహార దీక్షలు ప్రారంభించారు. ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ రాష్ట్రనాయకులు మునగాల మండల ఇన్చార్జ్ ఎర్ర వీరస్వామి మాదిగ, ముఖ్య అతిథిగా హాజరై దీక్షలు ప్రారంభించిన అనంతరం వారు మాట్లాడుతూ, ఇటీవల కోదాడ పట్టణం గాంధీనగర్ కు చెందిన మాదిగ బిడ్డ కర్ల రాజేష్ మృతికి ప్రధాన కారకుడైన చిలుకూరు ఎస్సై సురేష్ రెడ్డిని వెంటేనే సస్పెండ్ చేసి అతనిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసుతో పాటు, హత్య కేసు నమోదు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు, పద్మశ్రీ మందకృష్ణ మాదిగ చేస్తున్న పోరాట ఫలితంగా రాజేష్ మృతికి కారుకులైన కోదాడ రూరల్ సీఐను సస్పెండ్ చేసినప్పటికీ ఈ మృతికి పూర్తి కారకుడైన చిలుకూరు ఎస్సై సురేష్ రెడ్డిని సస్పెండ్ చేయకుండా సూర్యాపేట ఎస్పీ ఆఫీసుకు అటాచ్ చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తుమన్నారు స్థానిక కోదాడ శాసనసభ్యురాలు పద్మావతి రెడ్డి, మరియు చిలుకూరు ఎస్సై రెడ్డి కావడం వలన అతన్ని కాపాడుకుంటున్నారని, ఎమ్మార్పీఎస్ భావిస్తుందన్నారు, దీక్ష కార్యక్రమంలో ఎంఎస్పి జిల్లాప్రధానకార్యదర్శి కొత్తపల్లి అంజయ్య మాదిగ,ఎమ్మార్పీఎస్ జిల్లాప్రధానకార్యదర్శి పాతకోట్ల నాగరాజుమాదిగ, ఎం.ఎస్.పి. మండలఅధ్యక్షులు లంజపల్లి శ్రీను మాదిగ, ఎమ్మార్పీఎస్ నాయకులు గంటా సోమన్న మాదిగ, మునగలేటి వెంకటేశ్వర్లు మాదిగ, రాయల సతీష్, పనస లక్ష్మయ్య, జాంబయ్య, గద్దల వీరబాబు, వెంకన్న, రాజు, శ్రీను, వెంకటేశ్వర్లు, తదితరులు దీక్షల్లో పాల్గొన్నారు.





# మట్టి వణికింది రక్తాన్ని దాచలేక..

అగ్ర కథానాయిక రష్మిక మందన్న నటిస్తున్న మహిళా ప్రధాన చిత్రం 'మైసా'. ఇందులో ఆమె గోండు తెగకు చెందిన యోధురాలి పాత్రలో కనిపించనుంది. ఇప్పటికే విడుదలైన ప్రచార చిత్రాలు సినిమాపై ఆసక్తిని పెంచాయి. బుధవారం టీజర్‌ను విడుదల చేశారు. 'నా బిడ్డ సచ్చిందన్నారు. కానీ మట్టే వణికిపోయింది నా బిడ్డ రక్తాన్ని దాచలేక.. గాలే ఆగిపోయింది నా బిడ్డ ఊపిరిని మోయలేక..అగ్గే బూడిదయింది మండుతున్న నా బిడ్డను చూడలేక..ఆఖరికి సావే సచ్చిపోయింది నా బిడ్డను సంపలేక.. నా బిడ్డ ఎవరో తెలుసా?" అంటూ కథానాయిక తల్లి వాయిస్ ఓవర్‌తో మొదలైన టీజర్ ఆద్యంతం భావోద్వేగభరితంగా సాగింది.రష్మిక మందన్న మునుపెన్నడూ చూడని రా అండ్ వయొలెంట్ క్యారెక్టర్‌లో కనిపించింది. రక్తమోడుతున్న దుస్తులతో ఇంటెన్స్ ఎమోషన్స్‌తో 'మైసా' పాత్రలో ఆమె ఆకట్టుకుంది. తనకు జరిగిన అన్యాయంపై ప్రతీకారేచ్ఛతో రగిలిపోతున్న వీరనారిగా రష్మిక మందన్న పాత్ర అత్యంత శక్తివంతంగా అనిపించింది. ప్రస్తుతం తెలంగాణ, కేరళలోని దట్టమైన అడవుల్లో చిత్రీకరణ జరుపుతున్నామని, రష్మిక మందన్న కెరీర్‌లో మైలురాయిలా నిలిచే చిత్రవుతుందని మేకర్స్ తెలిపారు.

Published by Rajini Pagilla on behalf of Keerthi Media House, Editor : Gaddam Shyam. RNI No - APTEL/2010/32877.